

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

19వ వసంతంలోకి ...

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం

విజయనగరం

సోమవారం

పేజీలు : 16






2వ పేజీలో

# నేవీ మారథాన్‌లో జనసునామీ

- జన సంద్రమైన సాగర తీరం..
- తూర్పు నౌకాదళం ఆధ్వర్యంలో నిర్వహించిన వైజాగ్ నేవీ మారథాన్
- నాలుగు ప్రధాన విభాగాల్లో మారథాన్
- బీచ్ రోడ్ లో పరుగుల సందడి
- రన్ లో పాల్గొన్న 17,500 మంది
- ఆర్కే బీచ్ నుంచి భీమిలి దాకా సాగిన మారథాన్
- తీరం ప్రాంతన్నీ మైమరిపించిన నేవీ మారథాన్
- మరోసారి సిపి శంఖబత్రబాగ్చి బందోబస్తు విజయవంతం

## జీవీఎంసీకి మూడు జాతీయ స్థాయి అవార్డులు

- విశాఖ ప్రజలు, సహకారంతోనే జాతీయ స్థాయి అవార్డులు
- బెస్ట్ సి.ఎస్.ఆర్ ప్రాజెక్ట్ ఫర్ చైల్డ్ కేర్ - ప్రథమ స్థానం
- బెస్ట్ యూజ్ ఆఫ్ సోషల్ మీడియా ఇన్ ఎ కార్పొరేట్ క్యాంపెయిన్ - ప్రథమస్థానం
- ఉమెన్ ఎంపవర్మెంట్ అండ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ - ద్వితీయ స్థానం
- కేటగిరీలలో జాతీయ అవార్డులు జి వి ఎం సి కైవసం

(వార్త 6వ పేజీలో )

## అప్పన్న,కనకమ్మ సన్నిధిలో నటి శ్రీ లీల..



2వ పేజీలో

## విశాఖ మణిహారం బల్క్ డ్రగ్స్ పార్క్

3 లో



- పోటీపడి సాధించుకున్న బల్క్ డ్రగ్స్ పార్క్
- 2000 ఎకరాల విస్తీర్ణంలో 1876 కోట్ల అంచనా తో ప్రారంభం
- దేశ ఔషధ రంగ భవిష్యత్తును మార్చే ప్రాజెక్ట్
- అనేక అవాంతరాలతో లక్ష్యానికి దూరంగా

## ఉత్తరాంధ్ర జనసేన పార్టీ.. ఎమ్మెల్యేలతో ముఖాముఖీ



2వ పేజీలో

# నేవీ మారథాన్ లో జన సునామీ..!



(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

తూర్పు నౌకాదళం ఆధ్వర్యంలో నిర్వహించిన 'వైజాగ్ నేవీ మారథాన్–2025' అంగరంగ వైభవంగా జరిగింది. ఆర్కే బీచ్ నుంచి భీమిలి దాకా మారథాన్ సాగింది. మొత్తం నాలుగు ప్రధాన విభాగాల్లో మారథాన్ జరిగింది. విదేశీయులతో పాటు మొత్తం 17500 మందికిపైగా ఈ పరుగుల సందడిలో పాల్గొన్నారు. ఆదివారం తూర్పు నౌకాదళం ఆధ్వర్యంలో నిర్వహించిన 'వైజాగ్ నేవీ మారథాన్–2025' అంగరంగ వైభవంగా జరిగింది.ఈ మెగా ఈవెంట్‌ను తూర్పు నౌకాదళ ప్రధానాధికారి వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా జెండా ఊపి ప్రారంభించారు. చిన్నా పెద్దా తేడా లేకుండా వేల సంఖ్యలో నగరవాసులు ఈ పరుగులో భాగమయ్యారు. ఆర్కే బీచ్ నుంచి భీమిలి బీచ్ వరకు తీరం పొడవునా పండుగ వాతావరణం కనిపించింది. ఈ సందర్భంగా తూర్పు నౌకాదళ ప్రధానాధికారి వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా మాట్లాడుతూ ఈసారి నేవీ మారథాన్‌కు అనూహ్య స్పందన లభించిందన్నారు. 10వ ఎడిషన్ కావడంతో రికార్డు స్థాయిలో 17,500 మందికి పైగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని చెప్పారు. కేవలం 5 కిలోమీటర్ల రన్‌లోనే ఏకంగా 10 వేల మంది పాల్గొనడం విశేషం అన్నారు. మహిళలు కూడా పెద్ద ఎత్తున తరలివచ్చారని పేర్కొన్నారు. సుమారు 3,500 మంది మహిళలు పరుగులో పాల్గొన్నారని వెల్లడించారు. దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా 'సంకల్ప మారథాన్' నిర్వహించడం అందరినీ ఆకట్టుకుందన్నారు. మొత్తం నాలుగు ప్రధాన విభాగాల్లో ఈ మారథాన్‌ను నిర్వహించడం జరిగిందన్నారు. 42 కిలోమీటర్లు (ఫుల్ మారథాన్), 21 కిలోమీటర్లు (హాఫ్ మారథాన్), 10 కిలోమీటర్లు, 5 కిలోమీటర్లలో జరిగాయన్నారు. ఈ పరుగు కోసం బీచ్ రోడ్డులో ట్రాఫిక్‌పై ఆంక్షలు




విధించడం జరిగింది. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసులు పటిష్టమైన ఏర్పాట్లు చేశారని చెప్పారు.ఈ మారథాన్ ఖ్యాతి ఖండాంతరాలకు వ్యాపించిందన్నారు. మొత్తం 17 దేశాల నుంచి 35 మంది విదేశీయులు ఈ పోటీల్లో పాల్గొన్నారని చెప్పారు. క్రీడలను, ఆరోగ్యాన్ని ప్రోత్సహించడంలో నేవీ మారథాన్ కీలక పాత్ర పోషిస్తోందని ఆయన అన్నారు. విశాఖ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంద్ర ప్రసాద్‌మాట్లాడుతూ నేడు విశాఖ ఆర్కే బీచ్‌లో పండగ వాతావరణం నెలకొందన్నారు. వైజాగ్ నేవీ మారథాన్ అత్యంత ఘనంగా జరిగిందన్నారు. ఫుల్ మారథాన్‌తో పాటు దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా 'సంకల్ప' మారథాన్ కూడా నేవీ వారు నిర్వహించడం అభినందనీయం అని పేర్కొన్నారు. వైజాగ్ పర్యాటక రంగాన్ని ఉన్నత స్థాయికి తీసుకువెళ్లడానికి ఈ కార్యక్రమం ఎంతో సహాయపడుతుందన్నారు. ఈసారి స్పందన చాలా బాగుందన్నారు. 10 రోజుల ముందే 17,000 పైగా రిజిస్ట్రేషన్లు వచ్చాయని వెల్లడించారు విశాఖ ఖ్యాతిని పెంచిన ఈస్టర్న్ నేవీకి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖ బ్రత బాగ్చి మాట్లాడుతూ అందరూ చాలా ఉత్సాహంగా, ఉల్లాసంగా పాల్గొనడం చూస్తుంటే సంతోషంగా ఉందన్నారు. ఇటువంటి ఈవెంట్ జరగడం వల్ల విశాఖలో ఫిట్నెస్ కల్చర్ పెరుగుతుందన్నారు. విశాఖపట్నం దేశంలోనే ఒక 'ఫిట్నెస్ క్యాపిటల్'గా మారుతోంది. ఇది నగరానికి గర్వకారణం అన్నారు.ఇది 10వ ఎడిషన్ మారథాన్, వేల సంఖ్యలో ప్రజలు ఈ ఈవెంట్‌లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నేవీ ఉన్నత అధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## ఉత్తరాంధ్ర జనసేన పార్టీ..ఎమ్మెల్యేలతో ముఖాముఖీ

- జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి,ఎమ్మెల్సీ నాగబాబు సమావేశానికి హాజరు
- విధి విధానాలు పై చర్చ

(ఉత్తరాంధ్ర ప్రతినిధి : మేజర్ న్యూస్)

శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల నియోజకవర్గంలో లావేరు లో ఉన్న జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి,ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు తో ఉత్తరాంధ్ర ఎమ్మెల్యేలతో ముఖాముఖీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ అభ్యున్నతికి మరియు ఇతర అంశాలకు సంబంధించిన విషయాలను చర్చించారు.అదేవిధంగా ఎమ్మెల్యేలు నుంచి పలు సూచనలు సలహాలను నాగబాబు స్వీకరించారు. కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు ఎమ్మెల్యే శ్రీ రామకృష్ణ బాబు , జనసేన పార్టీ విశాఖ నగర మరియు రూరల్ అధ్యక్షులు, ఎమ్మెల్యేలు శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ , శ్రీ రమేష్ బాబు , ఎలమంచిలి ఎమ్మెల్యే శ్రీ విజయకుమార్ , నెల్లిమర్ల ఎమ్మెల్యే శ్రీ మాధవి , పాలకొండ ఎమ్మెల్యే జయకృష్ణ , భీమిలి ఇంచార్జి శ్రీ సందీప్ పాల్గొన్నారు...

## నేడు జివిఎంసిలో పీజీఆర్ఎస్

**–జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్**



**విశాఖపట్నం, డిసెంబర్ 14, మేజర్‌జ్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోను, అన్ని జోనల్ కార్యాలయాలలోనూ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం" 2025 సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించనున్నట్టు జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ ఒక ప్రకటనలో తెలిపారు.నగరంలో పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, నీటి సరఫరా, వీధి దీపాలు,హారికల్చర్, రెవిన్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో నగర ప్రజలు అర్జీల ద్వారా సమస్యలను తెలియపరుచుకోవచ్చునని నగర ప్రజలకు కమిషనర్ కేతన్ గార్గ్ తెలియచేశారు.

## తంపర మూల సంఘం నూతన కమిటీ

**మునగపాక, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక లో తంపర మూల సంఘం నూతన కమిటీని ఆదివారం ఎన్నుకోవడం జరిగినది సంఘ అధ్యక్షులుగా మల్ల ప్రసాద్ ఆడారి రామసూరి, అప్పలనాయుడు కేసీర్ ఆడారి ముసలి నాయుడు మొత్తం 12 మందితో కమిటీని ఎంపిక చేయడం జరిగినది కమిటీ అయిన అనంతరం మండల పార్టీ అధ్యక్షులు పెంటకోట విజయ్ కి,పిఏసిఎస్ అధ్యక్షులు ఉల్లూరి నూక నరసింగ రావు కి సన్మానం చేయడం జరిగినది, ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కాంఢ్రేగుల మణికంఠ, మాజీ సర్పంచ్ టెక్కలి రమణ బాబు, కర్రి కోటి బాబు, రియల్ ఎస్టేట్ ఆడారి రాజు,సరగడం జగన్,ఆడారి గోవిందా,కర్రి ప్రసాద్,దాడి నాయుడు, పీలా క్రాంతి ,గత పాలకవర్గం సంవత్సరం పాటు కష్టపడి పనిచేసిన సరగడం జగన్నాథరావు దొడ్డి గణేష్ లకు కూడా అభినందించడం జరిగినది.



## అప్పన్న,కనకమ్మ సన్నిధిలో నటి శ్రీ లీల..

**విశాఖపట్నం, డిసెంబర్ 13, మేజర్‌న్యూస్:** ప్రముఖ నటి శ్రీ లీలా ఆదివారం సింహాచలంలో వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారిని భక్తిశ్రద్ధలతోఆమె దర్శించుకున్నారు.ఈ సందర్భంగా,ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్. సుజాత ఆధ్వర్యంలో ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి కె.తిరుమలేశ్వరరావు, పర్యవేక్షణ అధికారి కంచి మూర్తి నటి శ్రీ లీలా ను ఘన స్వాగతం పలికారు. ముందుగా ఆలయంలోని విశిష్టమైన కప్పస్తంభమును ఆలింగనం చేసుకున్నారు. ఈ కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకుంటే కోరిన కోరికలు తీరుతాయనే భక్తుల ప్రగాఢ విశ్వాసం ఉందన్నారు. అనంతరం స్వామివారి దర్శనం చేసుకున్నారు. దర్శనానంతరం వేద పండితులు వారికి వేద ఆశీర్వచనాలు అందజేశారు.తదనంతరం,ఆలు కార్యనిర్వహణాధికారి ఎన్. సుజాత గారు స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, ప్రసాదాలు అందజేశారు.



### కనకమహాలక్ష్మి అమ్మవారి ను దర్శించుకున్న నటి శ్రీ లీలా

సింహాద్రి అప్పన్న దర్శనం అనంతరం నటి శ్రీ లీలా కనకమహాలక్ష్మి అమ్మవారి ను దర్శించారు.ఆలయ ఈవో శోభారాణి నటి శ్రీ లీలా కు అమ్మవారి గర్భాలయంలో దర్శనం చేయించి అనంతరం వేదపండితులతో ఆశీర్వచనం చేయించారు.అమ్మవారి పసుపు కుంకుమ తో పాటు ప్రసాదాలు అందజేశారు.దీనితో నటి శ్రీ లీలా ఆలయ అధికారుల చేసిన గౌరవ దర్శనం తో పులకరించిపోయింది. ఉత్తరాంధ్ర రెండు ప్రముఖ ఆలయాలు నేను చేసుకున్న అదృష్టమాని ఆనందం వ్యక్తం చేశారు.



# విశాఖ మణిహారం బల్క్ డ్రగ్స్ పార్క్



**నక్కపల్లి, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్:** మన దేశ ఔషధ రంగ భవిష్యత్‌ను పూర్తిగా మార్చే సత్తా ఉన్న మెగా ప్రాజెక్టు ఈ బల్క్‌డ్రగ్ పార్క్. కరోనా సమయంలో ఎదుర్కొన్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని కేంద్రం వైద్యరంగంపై ప్రత్యేక దృష్టి పెట్టింది. "కోవిడ్ "టైంలో అసలు మాస్కులను కూడా భారీగా ఉత్పత్తి చేయలేని స్థితి లో మన వైద్యరంగం ఉండేది. భవిష్యత్‌లో వైద్యపరంగా ఎలాంటి విపత్తునైనా ఎదుర్కొనేందుకు కేంద్రం అలోచన చేసి ధానిలో భాగంగా దేశంలో అతి పెద్ద బల్క్‌డ్రగ్ పార్క్‌లను ఏర్పాటు చేయాలని భావించింది. దీని కోసం దేశంలోని అనేక రాష్ట్రాలు పోటీ పడ్డాయి. మూడు రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతిపాదనలు నచ్చిన కేంద్రం వారికి ఆ అవకాశం కల్పించింది. ఆంధ్రప్రదేశ్, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్‌లో ఈ డ్రగ్‌పార్క్‌లు ఏర్పాటుకు అంగీకరించింది. ఏడాదిన్నర లోపు ఈ డ్రగ్ పార్క్ మొదటి విడత ప్రారంభించాలనే లక్ష్యంతో పనులు ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్‌లో అనేక అవాంతరాలు కారణంగా ఇప్పటి అనుకున్న లక్ష్యం చేరుకోలేకపోయింది. ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన బల్క్ డ్రగ్స్ పార్క్‌ను అనకాపల్లి జిల్లా నక్కపల్లి లో లో అప్పటికే ప్రభుత్వం సేకరించిన భూములు ఉండటం తో ప్రభుత్వం అంగీకరించింధి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో దీన్ని దాదాపు 2000 ఎకరాల విస్తీర్ణంలో 1876 కోట్ల తో దీన్ని నిర్మించనున్నారు. ఇది కేంద్ర ప్రభుత్వం ఆలోచనల లో ఒక పార్క్.

### బల్క్ డ్రగ్ ఫార్మా అంటే ఏంటీ?

బల్క్‌డ్రగ్ పార్క్ అంటే చాలా మందికి ఒక పెద్ద ఫ్యాక్టరీ లేదా ఫార్మా సిటీలా అనిపిస్తుంది. దాని ప్రాముఖ్యత అంతకు మించి ఉంటుంది. మెడిసిన్ పని చేయడానికి ప్రధాన కారణం అందులో ఉండే బల్క్‌డ్రగ్ లేదా యాక్టివ్‌ఫార్మస్యూటికల్ ఇంగ్రిడియంట్. ఒక టాబ్లెట్‌లో మందు చాలా తక్కువ మోతాదులో ఉంటుంది కానీ ఆ టాబ్లెట్ ఆకారం, రుచి, అన్ని వాతావరణాలకు తట్టుకునేలా ఉండేందుకు మరికొన్ని పదార్థాలు కలుపుతారు. ఈ బల్క్‌డ్రగ్స్‌ను పెద్ద ఫ్యాక్టరీలలో రసాయనిక చర్యల ద్వారా తయారు చేస్తారు. వాటిని శుద్ధి చేసి, నాణ్యత పరీక్షించిన తర్వాతే, మందులు తయారు చేసే కంపెనీలకు పంపిస్తారు. ఈ కంపెనీలకు ఫార్ములేషన్ ప్లాంట్స్ అంటారు. ఈ ఫార్ములేషన్ ప్లాంట్స్‌లో ఈ బల్క్ డ్రగ్స్‌ను ఇతర పదార్థాలతో కలిపి టాబ్లెట్లు, సిరప్‌లు క్యాప్సూల్స్‌గా మారుస్తారు. ఈ బల్క్ డ్రగ్స్ లేకపోతే మెడిసిన్ తయారు చేయడం అసాధ్యం. అందుకే, ఈ కీలకమైన ముడి పదార్థాల ఉత్పత్తిని ఒకే చోట కేంద్రీకృతంచేసి, అత్యాధునిక మౌలిక వసతులతో ఏర్పాటు చేసేదే బల్క్ డ్రగ్ పార్క్.

**నక్కపల్లి తీర ప్రాంతం ఎంపీక చేయటా నికి గల ప్రత్యేకతలు:** నేషల్ హైవేకు 16కు కేవలం ఐదు కిలోమీటర్ల దూరంలో ఉండటం, రైల్వే కనెక్టివిటీ కి ఐదు నుంచి ఆరు కిలోమీటర్ల దూరంలో ఉండటం, విశాఖపట్నం జిల్లా లో గల గంగవరం పోర్టుకు, విశాఖపట్నం పోర్టుకు 70 కిలోమీటర్లు, కాకినాడ పోర్టుకు 60 కిలోమీటర్ల దూరంలో ఉండటం దీనికి ఉన్న ప్రత్యేకత. వీటి కారణంగా ఉత్పత్తులు, ముడిసరకులు రవాణా మరింత సులభం అవుతుంది. ఫార్మా ఎకో సిస్టమ్ ద్వారా భవిష్యత్తు లో ఈ ప్రాంతానికి సమీపంలోనే ఉన్న హెటెరో, దివిస్ ల్యాబ్స్, లాల్స్ ల్యాబ్స్ వంటి ప్రముఖ ఫార్మా కంపెనీలు ఇప్పటికే ఉన్నాయి. ఇవి ఈ బల్క్ డ్రగ్స్ పార్క్‌లో కీలక పాత్ర పోషిస్తాయని భావిస్తున్నారు అంతా....

# అయినాడ గ్రామంలో గంటా రవితేజ పర్యటన

**పద్మనాభం, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం అయినాడ పంచాయతీలో శనివారం జరిగిన అగ్ని ప్రమాదంలో చుక్క కుమారి, గొడ్డు అప్పన్న, గొడ్డు కృష్ణమ్మ లకు చెందిన మూడు పూరిల్లు దగ్ధం అయిన విషయం తెలుసుకున్న తెలుగుదేశం యువ నాయకుడు గంటా రవితేజ ఆదివారం వీరి కుటుంబాలను పరామర్శించారు. శనివారం జరిగిన ఈ అగ్ని ప్రమాదం గురించి పద్మనాభం మండల టిడిపి అధ్యక్షులు కోరాడ రమణ భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు దృష్టికి తీసుకొని వెళ్ళగా, గంటా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు గంటా రవితేజ ఈ మూడు కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా గంటా రవితేజ మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలైనటువంటి వీళ్లకు ఇలా జరగడం చాలా దురదృష్టకరమని, వీళ్ళ కుటుంబాలకు ప్రభుత్వం నుండి అన్ని విధాల అవకాశం ఉన్నంత మేరకు సహాయం అందేలా చేస్తామని హామీ ఇచ్చారు. మరి ముఖ్యంగా వీళ్లకు పక్కా ఇల్లు ప్రభుత్వం నుండి మంజూరు అయ్యేందుకు కృషి చేస్తానని ఆ కుటుంబాలకు ధైర్యం చెప్పారు. అనంతరం నష్టపోయిన మూడు కుటుంబాలకు స్థానిక టిడిపి నాయకులతో కలిసి నిత్యావసర సరుకులను అందించారు. ఈ కార్యక్రమంలో పద్మనాభం మండల టిడిపి అధ్యక్షులు కోరాడ రమణ, మండల టిడిపి మాజీ అధ్యక్షులు కాళ్ల నగేష్ కుమార్, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ కురుమిన లీలావతి, మాజీ జెడ్పిటిసి కసిరెడ్డి దామోదర్ రావు, స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల సంకల్పమే మార్పుకు మార్గం

- కోటి సంతకాల ర్యాలీని విజయవంతం చేయండి
- ఒక సంతకం - ఒక శక్తి • కోటి సంతకాలు - ప్రజా విప్లవం
- మన హక్కుల కోసం మనమే ముందుకు - కోటి సంతకాల ర్యాలీలో పాల్గొనండి • 46వ వార్డులో ప్రజాశక్తి ఉప్పొంగింది

- కోటి సంతకాల ఉద్యమం ఘన విజయం సాధించాలి!

**డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్**

**అక్కయ్యపాలెం, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్:** విశాఖ ఉత్తర నియోజవర్గం 46 వార్డు పరిధి అధ్యక్షులు బలిరెడ్డి గోవిందరాజు ఆధ్వర్యంలో,జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ మరియు జీవీఎంసీ కో ఆప్షన్ మెంబర్ సేనాపతి అప్పారావు సంయుక్తంగా కార్యకర్తలతో సమావేశం ఆదివారం ఏర్పాటు చేయడం జరిగింది, ఈ మేరకు శాంతినగర్ పార్టీ కార్యాలయం లో పార్టీ ఆదేశాల మేరకు డిసెంబర్ 15వ తేదిన నేడు సోమవారం జరగబోయే సంతకాల సేకరణకు ప్రజా ఉద్యమం తలపెట్టిన కార్యకర్తలతో, ఆర్టీసీ కాంప్లెక్స్ జీవీఎంసీ గాంధీ విగ్రహం నుండి మద్దిలపాలెం జంక్షన్ వరకు ప్రజలచేత సంతకాల సేకరణ చేసిన పత్రాలను,బాక్సులు గా తయారుచేసి ప్రచార రథం లో పెట్టి, విశాఖపట్నం జిల్లాలో అన్ని నియోజకవర్గాలు సంబంధించిన నాయకులు కార్యకర్తలు పాల్గొన నున్నారు. ఈ సందర్భంగా కటుమూరి సతీష్ మాట్లాడుతు



మనవంతు మన 46వ వార్డు నుండి కైలాసపురం జంక్షన్ వద్ద నేడు సోమవారం ఉదయం 9 గంటలకు వార్డ్ లో ఉన్న బూతు కన్వీనర్లు, వార్డు కమిటీ, మహిళా కమిటీ కార్యకర్తలు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. కైలాసపురం జంక్షన్ నుంచి కలిసికట్టుగా జీవీఎంసీ విగ్రహం వద్ద చేరుకొని, అక్కడ ప్రారంభమయ్యే ర్యాలీలో 46వ నుంచి మనందరం పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు బలిరెడ్డి గోవిందరాజు, వార్డు పరిశీలికలు ఎంవి.రాఘవులు, కె.చిన్నా, దూది నరసింగరావు, కోటరామారావు,సింగంపల్లి రామారావు, ఎన్ ఈశ్వరరావు, కే లావణ్య,కే శ్రీనివాస్, అప్పల్ రెడ్డి, జి అప్పారావు,స్వామినాయుడు,దుర్గ భవాని, జగదీష్,విజయలక్ష్మి, దేవి, శ్రీను,రాంబాబు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్లకు ఆరిలోవ సీఐ మల్లేశ్వరరావు కౌన్సిలింగ్

### - చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు



**ఆరిలోవ, డిసెంబర్ 14, మేజర్‌జ్యూస్:** రౌడీషీటర్ల తీరు మారకుంటే పీడీ యాక్ట్ అమలు చేస్తామని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని, రౌడీ షీటర్లు సత్రప్రవర్తనతో జీవించాలని ఆరిలోవ సీఐ హెచ్. మల్లేశ్వరరావు రౌడీ షీటర్లకు హెచ్చరించారు. ఈ మేరకు ఆదివారం ఆరిలోవ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. నేరాలకు పాల్పడిన, ప్రోత్సహించిన కఠిన చర్యలు తీసుకుంటామని, ఆసాంఘిక కార్యకలాపాలు కొనసాగించే వారిపై గట్టిగా నిఘా ఉంటుందని తెలిపారు. నేరాలు, దౌర్జన్యాలు అక్రమాలు, బెదిరింపులకు సంబంధించి ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ప్రజాశాంతికి భంగం కలిగించే వారిపై పిడి యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కౌన్సిలింగ్ లో ఆరిలోవ శాంతిభద్రతల ఎస్సైలు వై. కృష్ణ, శంకర్ యాదవ్, సి.హెచ్ రాందాస్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సాగరికకు సత్కారం

### - సత్కరించిన రాష్ట్ర ఎస్సీ సెల్ గూడపాటి విక్టర్

**ఆరిలోవ, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్:** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్సీపి పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల తో పలువురు వైసీపీ సీనియర్ మహిళ నాయకురాలకు అనుబంధ విభాగ కమిటీలో రాష్ట్ర పదవులు అప్పగించారు. ఈ సందర్భంగా 13వ వార్డు శ్రీకాంత్ నగర్ ప్రాంతానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకురాలు సత్యాల సాగరికకు రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శిగా నియమితులు కావడంతో రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గూడపాటి విక్టర్ సత్యాల సాగరక తో పాటు మరికొందరికి శాలువా కప్పి సత్కరించారు. పార్టీ బలోపేతం కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి జగన్మోహన్ రెడ్డి న్యాయం చేస్తారు అనడానికి ఇదే నిదర్శనం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.



# హార్ట్‌ఫుల్‌నెస్ గ్రీన్ రన్ 2కె, 4కె విజయవంతం



**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్:** హార్ట్‌ఫుల్‌నెస్ గ్రీన్ రన్ 2కె, 4కె ఆదివారం ఆంధ్ర విశ్వవిద్యాలయంలో శ్రీ రామచంద్ర మిషన్ ద్వారా విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొనడం బలమైన సంస్థాగత మద్దతు లభించింది. ఈ కార్యక్రమానికి హాజరై, పరుగును అధికారికంగా ప్రారంభించినందుకు ఆంధ్ర విశ్వవిద్యాలయ వైస్-ఛాన్సలర్ జి పి రాజశేఖర్ కు అభినందనలు తెలిపారు. ప్రోత్సాహం పాల్గొన్నవారికి ఎంతో స్ఫూర్తినిచ్చిందిని కార్యక్రమానికి అపారమైన విలువను జోడించింది.ఈ కార్యక్రమాన్ని ఏ పి హార్ట్‌ఫుల్‌నెస్. హెచ్ ఈ ఎల్ ఏం కోఆర్డినేటర్ పద్మ లీల, సిస్టర్ పావని, జోనల్ ఇన్‌చార్జ్ నాగ శర్మ యువ వాలంటీర్లు పవన్, మనోహరి సమర్థవంతంగా సమన్వయం చేశారు. ఈ కార్యక్రమం సజావుగా విజయవంతంగా నిర్వహించబడటానికి సమిష్టి కృషి చేసిన అనేక మంది స్వచ్ఛంద సేవకుల నిబద్ధత మద్దతును ఇచ్చారు. కె రన్ లో పాల్గొన్న మొత్తం విద్యార్థులు వెయ్యి మంది పాల్గున్నారు. బుల్లయ్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మేజర్ టి బ్రహ్మానంద రెడ్డి , ఎన్ సి సి అభ్యర్థుల అపారమైన మద్దతు భాగస్వామ్యయం అయ్యారు.




## కనకమహాలక్ష్మిని దర్శించుకున్న విశాఖ జిల్లా అదనపు జడ్జి



**చీపురుపల్లి డిసెంబర్ 14 మేజర్ న్యూస్ :** ఉత్తరాంధ్ర కల్పవల్లి చీపురుపల్లి గ్రామ దేవత శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారిని విశాఖ జిల్లా అదనపు జడ్జి (గాజువాక) జి.షణ్ముఖరావు ఆదివారం కుటుంబ సభ్యులతో దర్శించుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, కమిటీ సభ్యులు జిల్లా జడ్జి కుటుంబానికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువ తో సన్మానించి కనకమహాలక్ష్మి అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించారు. కార్యక్రమంలో ఆలయ పండితులు, సిబ్బంది, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## దార పైడితల్లి అమ్మవారు దర్శించుకునేందుకు పోటెత్తిన జనం



**కొత్తవలస, డిసెంబర్ 14 మేజర్ న్యూస్ :** మండలంలోని అప్పన్న దొరపాలెం గ్రామానికి చెందిన దార పైడితల్లమ్మ లోవలో స్వయంభుగా వెలసిన దార పైడితల్లమ్మ అమ్మవారిని దర్శించుకునేందుకు ఆదివారం జనం పోటెత్తారు. కోర్కెలు తీర్చే కల్పవల్లి దార పైడితల్ల అమ్మ వారిని దర్శించుకునేందుకు చుట్టుపక్కల ప్రాంతాలు మరియు సుదీర్ఘ ప్రాంతాల నుంచి భక్తజనం చేరుకొని కుటుంబ సమేతంగా అక్కడే వనభోజనాలు ఏర్పాటు చేసుకొని అమ్మవారిని దర్శించుకునేందుకు సుమారు 800 మంది దగ్గర భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. కనివిని ఎరుగని రీతిలో ఆలయ ప్రాంగణమంతా జన సందోహంతో ఆటపాటలతో ప్రాంగణమంతా పండగ వాతావరణం నెలకొంది. ఈ ఆలయాన్ని దేవస్థానం వారు దేవాదాయ శాఖలో చేర్చుకున్న తర్వాత విద్యుత్ సౌకర్యం. అలాగే అక్కడ వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేశారు. ఆదివారం కావడంతో ఆ ప్రాంతమంతా కోలాహలంగా మారింది. కుటుంబ సమేతంగా అక్కడ చేరుకొని అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి తీర్థ ప్రసాదాలను ధరించారు.

## రావివలసలో విజయవంతమైన ఎన్ఎస్ఎస్ శిబిరం




**చీపురుపల్లి, డిసెంబర్ 14 (మేజర్ న్యూస్) :** గత వారం రోజులుగా స్థానిక సత్యరామా డిగ్రీ కళాశాల విద్యార్థులు ఆధ్వర్యంలో మండలంలోని రావివలసలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ సేవా శిబిరం ఆదివారంతో ముగిసింది. ఈ సందర్భంగా స్క్రబ్ టైఫస్ వ్యాధిపై ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక సేవా శిబిరంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు గ్రామం మొత్తం ర్యాలీగా తిరిగి పరిసరాల పరిశుభ్రత పట్ల నినాదాలు చేసి ప్రజల్లో అవగాహన కల్పించారు. తడి, పొడి చెత్త నిల్వలను వేరుచేసి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకొని వ్యాధులకు దూరంగా ఉండాలని కోరారు. వ్యక్తిగత పరిశుభ్రతతో వ్యాధులు దరిచేరకుండా ఉంటాయని ఈ సందర్భంగా వివరించారు. కాలుష్య నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. వ్యక్తి గత మరుగుదొడ్ల వినియోగం వలన గ్రామ పరిసరాలు మెరుగుపడతాయని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో మొక్కలను నాటి స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓ టి.ముకుందరావు, స్వచ్ఛ భారత్ మండల కో ఆర్డినేటర్ మీసాల లక్ష్మణరావు పాల్గొన్నారు.

# గదబవలసలో వరి ధాన్యం కుప్పలు దగ్ధం




**బాడంగి, డిసెంబర్ 14, మేజర్ న్యూస్ :** మండలంలోని బొత్సవాని వలస పంచాయతీ పరిధిలోని గదబవలస గ్రామంలో ఆదివారం వరి ధాన్యం పంట దగ్ధమైన ఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన గొర్లె లక్ష్మి అందించిన వివరాల ప్రకారం, ఆమె సుమారు రెండు ఎకరాల విస్తీర్ణంలో వరి పంట సాగు చేశారు. కోత పూర్తయ్యాక, ఊరు పక్కనే ఉన్న ఖాళీ ప్రదేశంలో ధాన్యాన్ని కుప్పలుగా నిల్వ ఉంచారు.ఆదివారం అనుకోకుండా ధాన్య కుప్పలకు నిప్పంటుకోవడంతో మంటలు వేగంగా చెలరేగాయి. ఈ ప్రమాదంలో సుమారు రూ. లక్ష విలువ చేసే దాదాపు 80 క్వింటాల వరి ధాన్యం పూర్తిగా కాలిపోయింది. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు.ఎంతో కష్టపడి పండించుకున్న పంట కాలిపోవడంతో బాధిత మహిళా రైతు కన్నీటి పర్యంతమయ్యారు. తమకు జరిగిన నష్టాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణమే సహాయం అందించాలని బాధిత మహిళా రైతు కోరుతున్నారు.

## లారీ ఢీకొని ద్విచక్ర వాహనదారుడు మృతి

### మరో వ్యక్తికి ఇద్దరు పిల్లలకి తీవ్ర గాయాలు.. ఆసుపత్రికి తరలింపు




**కొత్తవలస, డిసెంబర్ 14 మేజర్ న్యూస్ :** లారీ ఢీకొని ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వ్యక్తి మరణించిన ఘటన మండల కేంద్రంలో తుమికాపల్లి గేటు వద్ద ఉన్న వాగ్దేవి కళాశాల రహదారిలో చోటు చేసుకుంది. వివరాలు ఎలా ఉన్నాయి వేపాడ మండలం కొంపెల్లి శంకర్ తన పిల్లలు మామతో ద్విచక్ర వాహనంపై బయలుదేరి విశాఖ వెళుతున్న తరుణంలో తుమ్మికాపల్లి గేటు సమీపంలో గల వాగ్దేవి కళాశాల సమీపంలో వచ్చేసరికి శృంగవరపుకోట నుండి విశాఖ వెళ్తున్న లారీ ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొన్నతో వాహనంపై వెళ్తున్న శంకర్రావు ఒక్కసారిగా రోడ్డు మీద పడి మృతి చెందగా తన ఇద్దరు పిల్లలు మామ కాస్తంత దూరంగా పడడంతో వారు ప్రాణాలతో బయటపడ్డారు వారికి స్వల్ప గాయాలయ్యాయి కోలుకొని వచ్చేలోపే తన తండ్రి తన కళ్లెదుటే మరణించడాన్ని తట్టుకోలేక అయితే పిల్లలు బోరున విలపిస్తూ ఏడుస్తూ ఉండడానికి చూసిన స్థానికులు హృదయాలను కలిసివేసింది. ఈ సంఘటన విషయం తెలుసుకున్న సి ఐ షణ్ముఖరావు సంఘటన తలను చేరుకొని అక్కడ విషయాలను తెలుసుకున్నారు. ఇంకొక వ్యక్తి ఇద్దరు పిల్లలు కూడా తీవ్ర గాయాలు అయ్యాయి. అంబులించు ఎంతకీ రాకపోవడంతో స్థానికుల సహాయంతో గాయపడిన ధారా బాబు ఇద్దరు పిల్లలను జీపులో వ వెంటనే స్థానిక ఆసుపత్రిలో తరలించి ప్రథమ చికిత్స అందించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు 100 మీటర్ల కి ఒక దగ్గర స్టాపర్లు పెడుతున్నా సరే స్పీడ్ బ్రేకర్స్ పెడుతున్నా సరే ఏ మాత్రం స్పీడ్ తగ్గకుండా లారీ డ్రైవర్లు నిర్లక్ష్యంగా వెళ్లడం వల్లే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు మృతి చెందిన శంకరును పోస్టుమార్టం నిమిత్తం ఎస్ కోట మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని సీఏ షణ్ముఖరావు అన్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అన్నారు.

## అగ్ని బాధితులకు ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే బేబీ నాయన



**తెర్లాం డిసెంబర్ 14 మేజర్ న్యూస్ :** మండల పరిధి లోని కే సీతారాంపురం గ్రామం లో శనివారం జరిగిన ఘోర అగ్ని ప్రమాదంలో సర్వసం కోల్పోయిన అగ్ని ప్రమాద బాధితులను బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ ఆర్ కె కె రంగారావు బేబీ నాయన ఆదివారం సందర్శించి బాధితులకు తగిన రీతిలో ఓ దార్చి ఆర్థిక సాయం అందించారు. ఆదివారం గ్రామంలో గల బాధితుల ప్రతి ఇంటింటికీ వెళ్లి కొన్ని రోజులకు సరిపాడు వంట సామాన్లు బట్టలు దుప్పట్లు అదేవిధంగా ఆర్థిక సహాయాన్ని అందించి వారిని ఓదార్పు చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క బాధిత కుటుంబంతో ధైర్యం చెప్పి ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని సంబంధిత అధికారులతో మాట్లాడి ఇంకా మెరుగైన సదుపాయాలు కల్పి కల్పించాలని అధికారులను కోరారు .అయితే జరిగిన నష్టాన్ని పూ ఢ్చ లేకపోయిన ప్రభుత్వం నుంచి రావలసిన ఎక్స్గ్రేషియా మీకు అందే ల చూస్తానని ధైర్యం చెప్పి వారిని మరల ఓదార్చారు.. ఈ సందర్భంగా ఆయనతోపాటు తెర్లాం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నర్సుపల్లి వెంకటేశ్వరరావు మత్రాపు శంకర్రావు రెడ్డి శంకర్రావు కరణం రమేష్ పల్లా జగ్గారావు బంకురు తిరుపతి టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పుస్తక పఠనం ద్వారా విజ్ఞానం.. పాఠకులకు అదే మనోవికాసం..



**తెర్లాం, డిసెంబర్ 14 (మేజర్ న్యూస్) :** స్థానిక గ్రంథాలయానికి వచ్చి పుస్తక పఠనం ద్వారా విజ్ఞానం పెంపొందించు కునేందుకు అవకాశం ఉందని విశ్రాంతి మండల విద్యాశాఖ అధికారి ఎం సత్యనారాయణ పిలుపునిచ్చారు ఆదివారం స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయమంటే మాకు ఇష్టం అనే కార్యక్రమాల్లో భాగస్వాములయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలతోపాటు పాఠకులు విధిగా గ్రంథాలయానికి రావాలని పుస్తక పఠనం ద్వారా మనోవికాసం పొందుతారని ఆయన తమ ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రంథాలయంలో మనకు నచ్చిన మెచ్చిన పుస్తకాలను గ్రంథాలయ అధికారి సిహెచ్ కృష్ణమూర్తి ఏర్పాటు చేశారని అందుకు మనకు కావలసిన విజ్ఞానం కోసం ఇతిహాస రామాయణం మహాభారతం వంటి పుస్తకాలను చదవాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే గ్రంథాలయ అధికారి కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రజల కోసం ఏర్పాటుచేసిన గ్రంథాలయాన్ని పాఠకుల సద్విని చేసుకోవాలన్నారు. గ్రంథాలయాన్ని కాలక్షేపంగా వినియోగించుకోకుండా తద్వారా పుస్తక పఠనం ఎంతో మేలు అని దానిని ముఖ్యంగా నిరుద్యోగ యువత పోటీ పరీక్షలు కావలసిన పుస్తకాలను ఏర్పాటు చేశామని వాటిని సద్విని చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారితో పాటు విద్యార్థులు పిల్లలు పాఠకులు పాల్గొన్నారు.

## తృటిలో తప్పిన ప్రమాణం.. మద్యం మత్తులో లారీని ఢీకొన్న వాహన చోదకుడు



**భోగాపురం, డిసెంబర్ 15, మేజర్ న్యూస్ :** చట్టాలు ఎన్ని చెబుతున్నా పెడచెవిన పెట్టి మరి తప్పిదాలు చేస్తున్నారు. తలకెక్కిన మద్యం మత్తులో వాహనం డ్రైవింగ్ చేస్తూ అడ్డొచ్చే వారిని గుద్దుకెళ్తూ, చివరికి ఓ లారీని ఢీ కొట్టిన సంఘటన భోగాపురం మండలం ముంజేరు ప్రధాన రహదారిలో చోటుచేసుకుంది. ఎయిర్పోర్ట్ లో ఎల్ అండ్ టి లో జెసిబి డ్రైవర్ గా పనిచేస్తున్న గంట్రోజి బాలినాయుడు మద్యం తాగి డ్రైవింగ్ చేస్తూ ముఖం వైపు నుంచి తిరిగి ముంజేరు మీదగా భోగాపురం వస్తున్నారు. ఇంతలో గాబువాని పేట వద్ద ఇద్దరు మహిళలను ఢీకొట్టబోయాడు. అక్కడ తప్పించుకుంటూ ముంజేరు వద్ద ఎదురుగా వస్తున్న లారీని బలంగా ఢీకొట్టాడు. దీంతో ద్విచక్ర వాహనం ముందుభాగమంతా నుజ్జు నజ్జయింది. లారీ డ్రైవర్ చాకచక్యంగా బండి ఆపకపోతే పెద్ద ప్రమాదమే జరిగి ఉండేది. అప్పటికే స్థానికులంతా గుమిగూడి స్వల్ప గాయాలతో ఉన్న వ్యక్తిని తీసి సపర్యాలు చేశారు. బండి నడుపుతున్నట్లు తెలిసి ఇలా పీకల మొయ్య తాగడం ఏంటంట్టు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాసేపు అక్కడే ఉన్న వ్యక్తి బండిని తోసుకుంటూ ముందుకు వెళ్లిపోయాడు.

# పొందూరు ఖాదీకి జీఐ ట్యాగింగ్ పై హర్షం

**– రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



కోటబొమ్మాళి, డిసెంబర్14, మేజర్ న్యూస్ : మహాత్ముడే మెచ్చిన పొందూరు ఖాదీకి జియోగ్రాఫికల్ ఐడెంటిఫికేషన్ (జీఐ) (1049) ట్యాగ్ ఇస్తూ, కేంద్రం నిర్ణయం వెలువరించడం అన్నది తనకు ఎంతో ఆనందంగా ఉందని, ఇందుకు సంబంధించి పౌర విమానయాన శాఖామాత్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు కృషి ఎంతగానో ఉండడం ఆనందంగా ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హర్షం వ్యక్తం చేశారు. నాలుగేళ్లుగా ఈ విషయమై రామ్మోహన్ నాయుడు విశేష కృషి చేస్తున్నారని , కేంద్రం సానుకూలంగా స్పందించి పొందూరు ఖద్దరుకు జాతీయ, అంతర్జాతీయ గుర్తింపు దక్కేలా నిర్ణయం వెలువరించడం కూటమి ప్రభుత్వం విజయంగా అభివర్ణించారు. జీఐ ట్యాగ్.. తో నకిలీలు నివారించవచ్చని, అలానే నేతన్నల వస్త్రాల ఎగుమతులు ఇకపై సులభ సాధ్యమని అభిప్రాయపడ్డారు. జిల్లాలో ఉన్న పొందూరు ఖాదీకి స్వాతంత్రం పూర్వం ముందు కూడా ఎంతో గుర్తింపు ఉందని , అటువంటి విస్తృత స్థాయిలో గుర్తింపు పొందిన ఖాదీకి భౌగోళిక గుర్తింపు రావడం శుభ పరిణామం అని అన్నారు. జీఐ ట్యాగ్ ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుదలకూ, ఖాదీ వస్త్రాల బ్రాండింగ్ కు మరిన్ని అవకాశాలు దక్కుతాయని అభిప్రాయపడ్డారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వ హయాంలో నేతన్నలకు సుదీర్ఘ కాలంగా జీఐ ట్యాగ్ విషయమై ఉన్న కల సాకారం కావడం ఓ గొప్ప మలుపు అని అన్నారు. ఇందుకు ఎంతో సహకరించిన ఆర్థిక శాఖామాత్యులు నిర్మలా సీతారామన్ కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలను తెలిపారు. మోదీ ప్రభుత్వం ఏర్పడ్డాక గతంలో ఎన్నడూలేని విధంగా స్థానిక ఉత్పత్తులకు దేశీయ మార్కెట్లోనే కాకుండా అంతర్జాతీయ విపణిలో కూడా బ్రాండింగ్ కల్పించడంతో ఇకపై పొందూరు ఖాదీకి విస్తృత స్థాయి గుర్తింపు తద్వారా నేతన్నలకు గౌరవం దక్కుతాయని తెలిపారు.

# రైసు మిల్లర్ల దోపిడిని అరికట్టేది ఎవరు



**– పట్టించుకోని అధికార యంత్రాంగం – దళారులను ఆశ్రయిస్తున్న రైతులు – రైసు మిల్లర్లను భయపడి దళారులకు అమ్మకం – రైతుల నుంచి దోచుకుంటున్న మిల్లర్లు**

ఎల్ఎన్ పేట, డిసెంబర్ 14 మేజర్ న్యూస్: రైతులు పండించిన ధాన్యానికి ప్రభుత్వం మద్దతు ధర కల్పించింది. కానీ ఇక్కడ మిల్లర్లు అధికారులు సైతం ఒకటే అయిపోయారు. రైతన్నకు నేటికి నిరాశే మిగిలిన పరిస్థితి నెలకొంది ఉదాహరణకు ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో వరిపంట బాగా దిగుబడి వచ్చిన సమయంలో మొంథా తుఫాన్ వచ్చి కొంత వరి పంట నష్టపరిహారం జరిగింది. మిగిలిన పంట కూడా ప్రభుత్వం మంచి ధర కల్పించి ఆదుకుంటుందని రైతులు ఎంతో ఆశతో ఉన్న రైతులకు నేడు నిరాశ ఎదురైంది అని చెప్పుకోవచ్చు. ధ్యాన్యం తేమ పేరుతో బస్తాకు 4నుంచి 5కేజీలు ధాన్యాన్ని రైస్ మిల్లర్లు కోత విధిస్తున్నారని పలువురు రైతులు గగ్గోలు పెడుతున్నారు. దీంతో రైతులు ఏమి తోచక తమకు అందు బాటులో ఉన్న దళారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. ఉదాహరణకు రావిచంద్రి, ఎంబరాం, కరకవలస, బొత్తాడసింగి, టీకేపురం తదితర సచివాలయాల రైతు సేవ కేంద్రాల నుంచి ఎంతమంది రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేశారు అనేది అర్థం కాలేని పరిస్థితి నెలకొంది రైతు సేవా కేంద్రం పేరు పెట్టుకుంటూ నేరుగా దళాలరుల నుంచే మిల్లర్లకు వెళుతున్నట్లు పలు రైతులు వాపోతున్నారు అంటే ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు... ప్రతీ ధాన్యం గింజ ప్రభుత్వం గిట్టుబాటు ధరకు కొనుగోలు చేస్తుంది అనిచెప్తోంది కానీ ఇక్కడ ఏమి జరుగుతుందో ఏమో కానీ సంబంధిత అధికారులకు ఫోన్ చేసిన లిఫ్ట్ చేయని పరిస్థితి రైతులకు న్యాయం చేసేదెవరు... రైతన్నకు అన్యాయం చేస్తే ఏమి వస్తోందో ఏమోనని పలువురు రైతులు వాపోతున్నారు. కొంత మంది రైతులు ప్రభుత్వం అనుమతి ఇచ్చిన మిల్లుల వద్దకు ధాన్యం తీసుకువెళ్తే తేమ ఎక్కువ శాతం ఉంది తాము కొనుగోలు చేయలేమని ఎవరికి నచ్చిన దగ్గర అమ్ముకోండని రైస్ మిల్లర్ల యజమానులు చెబుతుంటే దిక్కుతోచని స్థితిలో ఉన్నామని రైతులు ఆవేదన చెందుతున్నారు. పలువురు రైతుల వద్ద ప్రస్తావించగా గత పది రోజుల క్రితం జిల్లా జాయింట్ కలెక్టర్ ఎల్ఎన్ పేట మండలానికి వచ్చి రెవెన్యూ సిబ్బందికి ఆదేశాలు జారీ చేసినప్పటికీ జిల్లా అధికారులు ఆదేశాలు ఇచ్చిన మేరకు ఇక్కడ జరగటం లేదని మిల్లర్లు చెప్పిందే అధికారులు వింటున్నారని వాధనలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా ధాన్యం మిల్లర్ల అక్రమాలపై ఆధ్రప్రదేశ్ రైతు సంఘం కు వినతిపత్రం అందించేందుకు పలువురు రైతులు సిద్ధంగా ఉన్నారని చెబుతున్నారు. ఇప్పటికైనా ఇటీవల ఎల్ఎన్ పేట మండలానికి వచ్చిన జాయింట్ కలెక్టర్ , జిల్లా కలెక్టర్ దృష్టిసారించి రైతులకు న్యాయం చేయాలని పలువురు రైతులు కోరుతున్నారు.

# ప్రజా ఆరోగ్యం పై డంపింగ్ యార్డ్ పడగా..

**– ఇంటింట చెత్త సేకరణలో నిర్లక్ష్యం**

**– మరో డంపింగ్ యార్డ్ లా సంత ప్రాంతం**



**నరసన్నపేట, డిసెంబర్ 14, మేజర్న్యూస్:** నరసన్నపేట మేజర్ పంచాయతీ డంపింగ్ యార్డ్ లో ఆదివారం సాయంత్రం మంటలు వ్యాపించడంతో వ్యర్థ పదార్థాలు కాలడం వల్ల దాని నుండి వచ్చే పొగ పట్టణ ప్రాంతంలోని జగన్నాథపురం, పెద్ద పేట వీధి, ప్రధాన రహదారి ప్రాంతంలోని ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యారు. వ్యర్థాలు మండడం వల్ల వెలువడే పొగ అనేక రోగాలకు కారణం అవుతుందని, అనేకమంది క్యాన్సర్, శ్వాసకోస వంటి వ్యాధులు, రోగాలతో ఇబ్బందులు పడుతున్నారని, ప్రజల ప్రాణాలు హరిస్తున్న ఈ డంపింగ్ యార్డ్ మంటలను నుండి వచ్చే పొగ నిలువరించడంలో గ్రామపంచాయతీ అధికారులు సంపూర్ణంగా విఫలమయ్యారని, ఈ సమస్యపై పలుమార్లు గ్రామపంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేసినా, సమస్యపై స్పందించడం లేదని, జిల్లా అధికారులు దృష్టి సారించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

**– మరో డంపింగ్ యార్డ్ ని తలపిస్తున్న ప్రాంతం**

నరసన్నపేట పట్టణంలోని సంత తోట ఎదురుగా పోలాకి రోడ్ లో ఉన్న చెరువును కొంతమంది దుర్గంధ భరితం చేస్తున్నారు. పశువుల వ్యర్థాలను చెరువులో నింపుతున్నారు. నరసన్నపేట పలు ప్రాంతాల నుండి మురుగు కాలువ నీరు ఈ ప్రాంతంలోకి వచ్చి చేరుతుంది. దాంతో గాంధీనగర్ ప్రాంతమంతా దుర్గంధ భరితంగా మారింది. ఈ ప్రాంతంలో పందుల సంచారం అధికంగా ఉండడంతో అపరిశుభ్రంగా తయారైంది. ఇంటింట చెత్త సరిగ్గా నిర్వహించకపోవడం వల్ల ఇక్కడ ఉన్న ఖాళీ స్థలంలో చెత్తను డంప్ చేస్తున్నారు. నరసన్నపేట పట్టణంలో ఇటీవల పారిశుధ్య నిర్వహణ లోపం అధికంగా ఉంది. గ్రామపంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడం దీనికి ప్రధాన కారణం. గ్రామపంచాయతీ పాలకవర్గం పంచాయతీలోని ప్రజా సమస్యలు, ప్రజా ఆరోగ్యం పట్ల సరైన శ్రద్ధ చూపడం లేదనే భావన మేజర్ పంచాయతీ ప్రజల్లో నెలకొంది. గ్రామపంచాయతీ ప్రజా ప్రతినిధులు, అధికారులు పంచాయతీలోని పారిశుధ్య సమస్య, ఆక్రమణలపై దృష్టి సారించాలని, ఉన్న కొద్ది కాలంలోనైనా ప్రజా ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.




# గంజాయి రహిత సమాజం నిర్మిద్దాం

**– జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి**



**శ్రీకాకుళం, డిసెంబర్ 14, మేజర్న్యూస్:** గంజాయి వంటి మత్తు పదార్థాలు నిర్మూలనపై ప్రజల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో (పాయకరావు పేట నుంచి ఇచ్ఛాపురం వరకు )సాగుతున్న "అభ్యుదయం సైకిల్ యాత్ర" డిసెంబర్ 16 తేదీ మంగళవారం ఉదయం శ్రీకాకుళం పట్టణంలోకి ప్రవేశిస్తునట్లు జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి, ఐపిఎస్ ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సైకిల్ యాత్రకు ప్రజలు, ముఖ్యంగా యువత మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. సైకిల్ యాత్ర వివరాలు: తేదీ: డిసెంబర్ 16 (మంగళవారం) సమయం: ఉదయం 9.00 గంటలు. ప్రారంభ స్థలం: సింహద్వారం యాత్ర సాగే మార్గం: సింహద్వారం ఎర్రమనాయుడు ఆర్చ్ జంక్షన్ డే అండ్ నైట్ రామలక్ష్మణ సూర్యమహల్ జి.టి రోడ్డు సెవెన్ రోడ్డు జంక్షన్ ఎన్.టి.ఆర్ మున్సిపల్ హై స్కూల్ మైదానం. భారీ బహిరంగ సభ: సైకిల్ యాత్ర అనంతరం ఎన్. టి. ఆర్ మున్సిపల్ హై స్కూల్ మైదానంలో భారీ బహిరంగ అవగాహన సభ నిర్వహించబడుతుంది ంజాయి వంటి మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన పెంచేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని, సమాజం గంజాయి రహితంగా మారేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా భాగస్వాములు కావాలని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజలు, యువత, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా పోలీసు శాఖ విజ్ఞప్తి చేస్తోంది.

# ఎస్సై లేని పోలీస్ స్టేషన్...




**నరసన్నపేట, డిసెంబర్ 14, మేజర్న్యూస్:** శ్రీకాకుళం జిల్లాలో పట్టణ ప్రాంత పోలీస్ స్టేషన్లో నరసన్నపేట పోలీస్ స్టేషన్కు అధిక ప్రాధాన్యత ఉంది. అటువంటి పోలీస్ స్టేషన్కు సబ్ ఇన్స్పెక్టర్ పోస్ట్ ఖాళీగా ఉంది. అత్యంత ప్రాధాన్యత కలిగిన స్టేషన్కు గత నెల రోజుల నుండి ఎస్సై నియమించకపోవడం పట్ల స్థానికులు ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. రోజురోజుకు పెరుగుతున్న పట్టణ విస్తీర్ణం, పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలు, అధికంగా పెరుగుతున్న క్రైమ్ రేట్ వల్ల ప్రతిరోజు నరసన్నపేట పోలీస్ స్టేషన్కు అధిక సంఖ్యలో కేసులు వస్తుంటాయి. దాని పరిష్కారానికి ప్రధాన పాత్ర పోషించే సబ్ ఇన్స్పెక్టర్ ఇక్కడ లేకపోవడంతో ఫిర్యాదుదారులు, స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక్కడ ఎస్ఐగా పనిచేసిన దుర్గాప్రసాద్ ను అనివార్య కారణాలవల్ల పోలీస్ అధికారులు శ్రీకాకుళం పట్టణానికి బదిలీ చేసినట్టు సమాచారం. అప్పటినుండి నరసన్నపేట పోలీస్ స్టేషన్ బాధ్యతలను పోలాకి ఎస్ఐ రంజిత్ కు అప్పగించారు. జిల్లా ఎస్పీ తక్షణమే స్పందించి నరసన్నపేట పోలీస్ స్టేషన్ కు ఎస్ఐ నియమించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యపై పోలీసులకు దిశ నిర్దేశం చేయాలని, ప్రధాన రోడ్డు ఆక్రమణ ప్రాంతాలను పరిశీలించి ట్రాఫిక్కు అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు..

సూర్య
www.suryaa.com
సోమవారం 15 డిసెంబర్ 2025

## విశాఖ సెంట్రల్ జైలు ఖైదీలకు భగవద్గీత బోధన

**- ఇస్కాన్ సంస్థ ప్రతినిధుల ఆధ్వర్యంలో....**



**ఆరిలోవ, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్:** విశాఖ కేంద్రకారాగారం లో ఖైదీలకు మానిసిక రుగ్మతలను జయించేందుకు, ప్రశాంతమైన జీవితాన్ని జీవించేందుకు భగవద్గీతను బోధించారు. భగవద్గీత మానవాళి జీవితానికి నిర్దేశంగా ఉంటుందని ఇస్కాన్ సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. భగవద్గీతను అనుసరిస్తూ, ప్రశాంతమైన జీవితాన్ని జీవించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ సంస్థ ప్రతినిధులు జైలు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రకృతితో జీవితమే హిందూ జీవన విధానం



**ఆనందపురం, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్:** ఆనందపురం ప్రకృతితో మమేకమైన జీవన విధానం భారతీయ జీవన విధానం అని అది హిందువులను అనుసరిస్తున్నారని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ ఆంధ్ర ప్రాంతం బౌద్ధిక్ ప్రముఖ కొండపల్లి రామారావు అన్నారు. ఆదివారం వేములవలస సంఘ మండలం ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనం వైభవంగా జరిగింది. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ..సనాతన ధర్మం భారతీయుల జీవన విధానమని హిందుత్వం అంటే మతం కాదని అదొక జీవన విధానం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కుల వృత్తులకు చెందిన వ్యక్తులను సన్మానించారు. అనంతరం అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యోగ చైతన్య ఆశ్రమం యోగాచార్యుడు అప్పల నాయుడు, ఆర్ఎస్ఎస్ విశాఖ జిల్లా సహకార్యవాహ తమ్మిన నర్సింగ్ రావు, వేములవలస సంఘ మండలం సంగచాలక్ ఉమామహేశ్వరరావు, ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు బాలి రవిశంకర్, బంటుమిల్లి శంకర్, మరుపిల్ల సురేష్, ఆకుల అభి, కొండు మురళి, దొంతలు ఉదయ్, కోరుకొండ రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నిరా ఆశ్రయాలకు దుప్పట్లు దుప్పట్లు పంపిణీ

**- యువ చైతన్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో...**



**ఆరిలోవ, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్:** యువ చైతన్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కాంప్లెక్స్ , రైల్వే స్టేషన్, కాన్వెంట్ జంక్షన్ మరియు ఆర్కే బీచ్ తదితర ప్రాంతాల్లోని రోడ్లమీద పడుకునే నిరా ఆశ్రయాలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ట్రస్ట్ చైర్మన్ పి.ఐ.బాలరాజు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలు అందరికీ ట్రస్ట్ చైర్మన్ పి.ఐ.బాలరాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు నవీన్, రాకేష్, అశోక్, నవీన్ కుమార్, మణివర్ణ మనోజ్, వాలంటరీస్ పాల్గొన్నారు.

# జీవీఎంసీకి మూడు జాతీయ స్థాయి అవార్డులు

**• విశాఖ ప్రజలు, సహకారంతోనే జాతీయ స్థాయి అవార్డులు • బెస్ట్ సి.ఎస్.ఆర్ ప్రాజెక్ట్ ఫర్ చైల్డ్ కేర్ - ప్రథమ స్థానం • బెస్ట్ యూజ్ ఆఫ్ సోషల్ మీడియా ఇన్ ఎ కార్పొరేట్ క్యాంపెయిన్ - ప్రథమస్థానం • ఉమెన్ ఎంపవర్మెంట్ అండ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ - ద్వితీయ స్థానం • కేటగిరీలలో జాతీయ అవార్డులు జి వి ఎం సి కైవసం**



**విశాఖపట్నం, డిసెంబర్ 14, మేజర్‌జ్యూస్:** పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో "అభివృద్ధికి సాధికారత అనే థీమ్‌తో ఉత్తరాఖండ్ రాష్ట్రం డెహ్రాడూన్‌లో డిసెంబర్ 13 నుంచి 15 వరకు నిర్వహించిన 47వ అఖిల భారత పబ్లిక్ రిలేషన్స్ కాన్ఫరెన్స్ - 2025లో మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ ( జి వి ఎం సి) మూడు ప్రతిష్టాత్మక పి.ఆర్.ఎస్.ఐ - 2025 జాతీయ అవార్డులు సాధించిందని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తెలిపారు. డిసెంబర్ 13వ తేదీన ఉత్తరాఖండ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పుష్కర్ సింగ్ ధామి ప్రారంభోత్సవం చేయగా డిసెంబర్ 14వ తేదీన అవార్డుల ప్రధానోత్సవం ఉత్తరాఖండ్ శాసనసభ గౌరవనీయ స్పీకర్ శ్రీమతి రీతూ ఖండూరీ భూషణ్ , ఉత్తరాఖండ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ రమేష్ పోఖ్రియల్ నిశాంక్ , పి.ఆర్.ఎస్.ఐ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ అజిత్ పాఠక్ చేతుల మీదుగా జివిఎంసి కి ఈ జాతీయ అవార్డులు అందజేసినట్టు కమిషనర్ తెలిపారు. విశాఖపట్నం నగర ప్రజలు, ప్రజాప్రతినిధులు, కౌన్సిల్ సభ్యులు అందించిన నిరంతర సహకారం, భాగస్వామ్యం, ప్రోత్సాహంతో జీవీఎంసీ అమలు చేసిన ప్రజా సంక్షేమం, మహిళల సాధికారత ,అభ్యున్నతి, మహిళల ఆర్థిక బలోపేతం,సామాజిక అభివృద్ధి కార్యక్రమాలు , ప్రజా అవగాహన,ప్రచార,సామాజిక మాధ్యమ కార్యక్రమాలు, బాల్యం విద్యా కేంద్రాలలో బాలల ఆరోగ్యం, విద్య,భద్రత, పోషణ,సంరక్షణకు సంబంధించిన కార్యక్రమాలకు గానూ జాతీయ స్థాయిలో ఈ గుర్తింపు లభించిందని కమిషనర్ తెలిపారు.

**జీవీఎంసీకి లభించిన జాతీయ అవార్డుల కేటగిరీల వివరాలు...**

1. బెస్ట్ సి.ఎస్.ఆర్ ప్రాజెక్ట్ ఫర్ చైల్డ్ కేర్ - ప్రథమ స్థానం.బాలల సంక్షేమం,ఆరోగ్య రక్షణ కు ఉత్తమ ప్రాజెక్ట్ - విశాఖ నగరంలో జి వి ఎం సి నిర్వహిస్తున్న బాల్యం విద్యా కేంద్రాలలో బాలల ఆరోగ్యం, విద్య,భద్రత, పోషణ,సంరక్షణకు సంబంధించిన కార్యక్రమాల అమలుకు.

2. బెస్ట్ యూజ్ ఆఫ్ సోషల్ మీడియా ఇన్ ఎ కార్పొరేట్ క్యాంపెయిన్ - ప్రథమస్థానం. జి వి ఎం సి కార్పొరేట్ స్థాయి ప్రచారంలో సామాజిక మాధ్యమాల ఉత్తమ వినియోగం - విశాఖ నగరంలో ప్రజలకు అందిస్తున్న నగర సేవలు, పాలన, ప్రజా అవగాహన కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా సమర్థవంతంగా ప్రజలకు చేరవేసినందుకు. 3. ఉమెన్ ఎంపవర్మెంట్ అండ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ - ద్వితీయ స్థానం. మహిళల సాధికారత,సామాజిక, ఆర్థిక అభివృద్ధి, స్వయం ఉపాధి, సామర్థ్య వృద్ధికి చేపట్టిన కార్యక్రమాలు అమలు చేసినందుకు. ఈ అవార్డులను జీవీఎంసీ తరపున జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి. రమణ మూర్తి, పౌర సంబంధాల అధికారి ఎన్. నాగేశ్వర రావు అందుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్రజల భాగస్వామ్యంతో, ప్రజా అవసరాలను కేంద్రంగా చేసుకుని జీవీఎంసీ చేపడుతున్న కార్యక్రమాలకు లభించిన గౌరవంగా ఈ అవార్డులను భావిస్తున్నామని, భవిష్యత్తులో కూడా ప్రజలతో బలమైన కమ్యూనికేషన్‌తో పాటు సేవల నాణ్యతను మరింత మెరుగుపర్చేందుకు జీవీఎంసీ కట్టుబడి ఉంటుందని తెలిపారు.

# కొనసాగుతున్న ఆపరేషన్స్ లంగ్స్

**• జీవీఎంసీ పరిధిలో ఆదివారం 319 ఆక్రమణల తొలగింపు**

**• జీవీఎంసీ సీసీపీ ఎ . ప్రభాకర్ రావు**





**విశాఖపట్నం, డిసెంబర్ 14, మేజర్‌జ్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో అన్ని జోన్ల లో ఆపరేషన్ లంగ్స్ 2.0 లో భాగంగా 319 ఆక్రమణలను ఆదివారం తొలగించినట్టు జీవీఎంసీ ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి ఎ . ప్రభాకర్ రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మహా విశాఖ నగరపాలక సంస్థ పరిధిలో ప్రజలు సురక్షితంగా ఫుట్ పాతులపై నడక సాగించేందుకు, రోడ్లు, జంక్షన్ల వద్ద వాహనాల రాకపోకలకు అడ్డంకులు లేకుండా సురక్షిత రవాణా కోసమై జీవీఎంసీ ఆపరేషన్ లంగ్స్ లో భాగంగా అన్ని జోన్లలో రోడ్లపై జంక్షన్లలో ఆక్రమణలు తొలగించడమైనదని చీఫ్ సిటీ ప్లానర్ తెలిపారు. ప్రజా సౌకర్యార్థమై ఆక్రమణల తొలగింపు కొనసాగిస్తూ ప్రత్యేక కార్యాచరణ చేపట్టడం జరిగినదని, ఇప్పటికే నగరంలో ఖాళీ స్థలాలు, ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలకు గురికాకుండా రక్షణ చర్యల దిశగా ఆపరేషన్ లంగ్స్ పనిచేస్తుందన్నారు. మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ లో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ కార్యక్రమంలో ప్రజల నుండి వస్తున్న ఫిర్యాదులులో ఎక్కువగా రోడ్లు, ఫుట్ పాత్ ఆక్రమణలు మరియు రోడ్ల కిరువైపుల వాహనాలను పార్కింగ్ చేయడం వల్ల రోడ్లకు అండంకు ఏర్పడడం, తరచుగా ప్రజల రాకపోకలకు, వాహనాల రవాణాకు ట్రాఫిక్ రద్దీ ఏర్పడుతుందని, ప్రజల ఫిర్యాదులను పరిష్కరించడానికి తక్షణ చర్యలు చేపట్టే ఆవశ్యకత దృష్ట్యా జి.వి.యం.సి లో గల 8 జోన్ల పరిధిలో గల ప్రధాన రహదారులలో, జంక్షన్లలో ఉన్న ఆక్రమణలు గుర్తించి వాటిని వెంటనే పోలీసు వారి సహకారము తో శనివారం తొలగించిన 336 ఆక్రమణలతో పాటు మొత్తంగా 655 ఆక్రమణలను తొలగించడమైనదని సిసిపి తెలిపారు. 1వ జోన్ లోని క్లాక్ టవర్ నుండి తగరపువలస జంక్షన్ వరకు 20 ఆక్రమణలు, జోన్ 2 పరిధిలో ఎండాడ నుండి రుషికొండ 100 అడుగుల రోడ్డు వరకు 60 ఆక్రమణలు, 3వ జోన్ పరిధిలో స్పోర్ట్స్ అరీనా నుండి బిఎస్ఎన్ఎల్ క్వార్టర్స్ ఎదురు రోడ్డు వరకు, అలాగే మహాలక్ష్మి అపార్ట్మెంట్ నుండి నేషనల్ హైవే శివాజీ పార్క్ రోడ్డు వరకు 42 ఆక్రమణలు,4 వ జోన్ పరిధిలోని లీలామహల్ జంక్షన్ నుండి సౌత్ జైలు రోడ్డు వరకు 27 ఆక్రమణలు,5వ జోన్ పరిధిలోని ఇండస్ట్రియల్ ఎస్టేట్ నుండి మర్రిపాలెం జంక్షన్ వరకు 34 ఆక్రమణలు, 6వ జోన్ పరిధిలోని శ్రీనగర్ నుండి దుర్గా నగర్ రోడ్డు, బీసీ రోడ్డు జంక్షన్ నుండి గంగవరం పోర్టు రోడ్డు వరకు 53 ఆక్రమణలను, 7వ జోన్ పరిధిలో ఎన్టీఆర్ విగ్రహం నుండి చింతా వారి వీధి వరకు 18 ఆక్రమణలు, 8వ జోన్ పరిధిలోని ఆర్ఆర్ వెంకటాపురం నుండి వేపగుంట వరకు వేపగుంట జంక్షన్ నుండి గోపాలపట్నం జంక్షన్ వరకు అలాగే రైల్వే స్టేషన్ రోడ్డు వరకు 65 ఆక్రమణలు తొలగించడం జరిగిందని ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా జోన్ల కమిషనర్లు ,సహాయక ప్రణాళిక అధికారులు, ప్రణాళిక విభాగం సిబ్బంది, సచివాలయం సిబ్బంది , పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**- అర్జీలను మీ కోసం వెబ్ సైట్ లో కూడ నమోదు చేయవచ్చు**

**: జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్**

**అనకాపల్లి ప్రతినిధి, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని (పి జి ఆర్ ఎస్ ) నేడు సోమవారం ఉదయం 10 గంటలకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించను న్నట్లు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదివారం ప్రకటన లో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టరేట్ తో పాటు జిల్లా లో అన్ని మండల, డివిజన్ స్థాయి కార్యాలయాల్లో సోమవారం పి జి ఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహించి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.



పి. జి. ఆర్. ఎస్ లో సమర్పించిన అర్జీల సమాచారం కోసం 1100 టోల్ ఫ్రీ నెంబర్ కు నేరుగా కాల్ చేసి తెలుసుకోవాలని అర్జీదారులకు కలెక్టర్ సూచించారు. పిజిఆర్ఎస్ కు హాజరు కాని అర్జీదారులు మీ కోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ ద్వారా కూడ అర్జీలు నమోదు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

## దోప్పర్ల గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు సమావేశం

- మా గ్రామంలో ఎటువంటి అభివృద్ధి జరగటం లేదు
- అభివృద్ధిపై తెలుగుదేశం పార్టీ మంగళగిరి ఆఫీస్ కి సమస్యలు పై వినత పత్రం పంపించడం జరిగింది



**అచ్చుతాపురం, డీసంబర్ 14, మేజర్‌న్యూస్:** మండలంలో దోప్పర్ల గ్రామపంచాయతీ తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ గ్రామ శాఖ అధ్యక్షులు కొల్లి వరహాలరావు అధ్యక్షతన దుర్గాలమ్మ గుడిలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ యొక్క సమావేశంలో నునపర్తి ఎంపీటీసీ పల్లి వెంకటేశ్వరరావు జనరల్ సెక్రెటరీ కొల్లి సన్నిబాబు అచ్యుతాపురం మండల కోశాధికారి ముచ్చు గంగరాజు కొల్లి వెంకటలక్ష్మి తదితరులు పాల్గొనడం జరిగింది ఈ సమావేశంలో చర్చించిన అంశాలు మా గ్రామపంచాయతీలో సిసి రోడ్లు నిర్మాణం. మురుగనీటి కాలువల నిర్మాణం గురించి గ్రామంలో ఉన్న రెవెన్యూ సమస్యల గురించి కార్యకర్త అధినేత అనే కార్యక్రమం మా గ్రామంలో అమలు కావడం లేదు నాయకులకు కార్యకర్తలకు ఆర్థిక భరోసా కల్పించడం గురించి బార్క్ టౌన్ షిప్ కి భూసేకరణ చేయుచున్న 100 ఎకరంలకి 2013 నూతన చట్టం ప్రకారం తీసుకోవడం గురించి గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఏ విధమైన పనులు జరగలేదని దాని గురించి ఈ విధముగా గ్రామ కమిటీ మొత్తం 10 సమస్యల మీద తీర్మానం చేసి తెలుగుదేశం పార్టీ సెంట్రల్ ఆఫీస్ మంగళగిరి కి పంపించడం జరిగింది.

# హస్తకళలకు పూర్వవైభవం తేవాలి

**- మార్కెటింగ్ నైపుణ్యంతోనే కళాకారులకు ఆర్థిక భరోసా**

**- కృష్ణదేవిపేటలో 50 మంది కళాకారులకు రూ. 5 లక్షల విలువైన ఉచిత పనిముట్ల పంపిణీ : స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు**



**నర్సీపట్నం, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్:** మన ప్రాంతానికి గర్వకారణమైన హస్తకళలను కాపాడుకుంటూ, రాబోయే తరాలకు ఈ నైపుణ్యాలను అందించాలని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి, చింతకాయల అయ్యన్నపాత్రుడు పిలుపునిచ్చారు. అనకాపల్లి జిల్లా, గొలుగొండ మండలం, కృష్ణదేవిపేటలో ఆదివారం కేంద్ర మరియు రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో శిక్షణ పూర్తి చేసుకున్న కళాకారులకు పనిముట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్పీకర్ అయ్యన్నపాత్రుడు 50 మంది హస్త కళాకారులకు సుమారు రూ. 5 లక్షల విలువచేసే కార్పెంటరీ టూల్ కిట్లను (వుడ్ కార్వింగ్ పనిముట్లు) ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ.. మన ప్రాంతంలో ఏటికొప్పాక బొమ్మలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉందన్నారు. వస్తువులను తయారు చేయడంతో పాటు, వాటిని మార్కెటింగ్ చేసుకోవడం కూడా కళాకారులకు ఎంతో ముఖ్యమని సూచించారు. సరైన మార్కెటింగ్ సదుపాయాలు లేక కళాకారులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో, విశాఖపట్నంలోని లేపాక్షి వంటి సంస్థలతో అనుసంధానం చేసి విక్రయాలకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఒక్కో కళాకారుడికి రూ. 10,000 విలువైన ఆధునిక పనిముట్లు ఇవ్వడం వల్ల వారి పనిలో నాణ్యత పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. యువత కూడా ఈ కళల పట్ల ఆసక్తి పెంచుకుని, ఆన్‌లైన్ మార్కెటింగ్ ద్వారా ఆర్థికంగా ఎదగాలని గౌరవ అయ్యన్నపాత్రుడు గారు ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో కేంద్ర హస్తకళల అభివృద్ధి సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ అపర్ణ లక్ష్మి, విశాఖపట్నం లేపాక్షి మేనేజర్ కార్తీక్, విజయవాడ లేపాక్షి ఫైనాన్స్ మేనేజర్ కుమార్, నర్సీపట్నం నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ రాజాన సూర్యచంద్ర, రాష్ట్ర అవార్డు గ్రహీత మరియు ఏటికొప్పాక లక్క బొమ్మల కళాకారుడు పెదపాటి శరత్, మాజీ జడ్పీటీసీ మరియు మండల టిడిపి అధ్యక్షులు చిటికెల తారక వేణుగోపాల్, మాజీ ఎంపీపీ అడిగర్ల నాని బాబు మరియు ఇతర స్థానిక నాయకులు, కళాకారులు పాల్గొన్నారు.

# స్తంభాన్ని ఢీ కొని ఇద్దరు యువకులు మృతి





**అచ్చుతాపురం, డీసంబర్ 14, మేజర్‌న్యూస్:** శనివారం రాత్రి పండక్కి వెళ్లి తిరుగుతూ ఇద్దరు యువకులు స్తంభాన్ని ఢీకొని మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది ఫిర్యాదు చేసిన వారు బోగాది లక్ష్మి, భర్త మహేష్ 37 సంవత్సరాలు కాపు కులం గణపర్తి గ్రామం, మునగపాక మండలం. మృతులు: బోగాది ధను విజయ్ తండ్రి మహేష్,19సం, గణపర్తి గ్రామం , మునగపాక మండలం ధూళి దుర్గ తండ్రి అప్పలరాజు లేట్, 20 సం శనివారం 13 12 2025న గణపర్తిలో పండగ సందర్భంగా బొగది దనువిజయ్ ఇంటికి తన స్నేహితుడైన ధూళి దుర్గ, ఇంటి జగన్ వెళ్లి పండగ చూసుకుని మరల రాత్రి 11: 00గంటలకు గణపర్తి నుండి బయలుదేరి జగన్నాధపురం వచ్చే ముగ్గురు టిఫిన్ చేసి న తరువాత జగన్నాధపురం లో జగన్ అను కుర్రవాడు ఉండిపోయి తన బైకును దూళి దుర్గకు ఇవ్వగా దూళి దుర్గ,ధను విజయ్ చోడపల్లి దుర్గ యొక్క తన అమ్మమ్మ వారింటికి వెల్లడానికి డ్యూక్ బైక్ ఏపీ 39 జిఏ 6831 పై వస్తుండగా జగన్నాధపురం గుడి దగ్గరికి రాత్రి సుమారు 11:30 గంటల సమయంలో కే టి ఎం డ్యూకు బైక్ నెంబర్ %ూా 39 +ూ% 6831 నెంబర్ గల బైక్ డ్రైవర్ ధూళి దుర్గ కు మంచు ఎక్కువ పడడం వలన త్రోవ సరిగా కనబడకపోవడంతో కరెంట్ పోల్కి ఢీ కొట్టడం వలన ఇద్దరికీ తలకు బలమైన గాయాల అయ్యి ఉండగా గ్రామస్తులు వారి యొక్క బంధువులుకు తెలియపరచడంతో వారు వచ్చి 108 అంబులెన్స్ లో ఎన్టీఆర్ ఆసుపత్రికి తీసుకుని వెళ్ళగా అప్పటికే రాత్రి సుమారు ఒంటిగంట 30 నిమిషాలకు డాక్టర్ ఇద్దరు వ్యక్తులు మరణించినారని నిర్ధారించారు దీనిపైన అచ్యుతాపురం పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సబ్ ఇన్స్పెక్టర్ కే సుధాకర్ తెలియపరిచారు.

## ఎస్సీ గర్ల్స్ హాస్టల్ లో తుప్పలు తొలగింపు



**రావికమతం, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం ఎస్సీ గర్ల్స్ హాస్టల్ లో ఆదివారం పేరుకుపోయిన పిచ్చి మొక్కలు, చెట్ల కొమ్మలు తొలగించారు. ఈ వసతి గృహంలోని ఇద్దరు విద్యార్థినిలు కోతులు గాయపరిచిన విషయం తెలిసిందే. వసతి గృహంలో పిచ్చి మొక్కలు, చెట్లు ఎపుగా పెరిగినందున కోతులు వసతి గృహంలో ప్రవేశిస్తున్నాయని నర్సీపట్నం డివిజన్ ఏ ఎస్ డబ్ల్యు బాబురావు గుర్తించారు.. ఈ మేరకు నర్సీపట్నం డివిజన్ పరిధిలోని రాష్ట్ర సిబ్బందిని ఆదివారం స్థానిక వసతి గృహానికి ఆదివారం తీసుకొచ్చారు.ఏ ఎస్ డబ్ల్యూ ఆధ్వర్యంలో పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ . హాస్టల్ లోకి కోతులు రాకుండా ఇద్దరు సిబ్బందిని కాపలాగా ఉంచుతున్నామన్నారు. ఈ కారణంగా కోతులకు భయపడి ఇళ్లకు వెళ్లిపోయిన విద్యార్థినిలు తిరిగి రావాలని ఆయన కోరారు. వీరికి రక్షణగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సూపర్ సర్పంచ్ గెంజి మోదీనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ సహకారంతో రాజ్యసభ ఎంపీ నిధులు రూ.15 లక్షలు మంజూరు



**బుచ్చయ్యపేట, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్:** మండలంలో వైసీపీ రాజ్యసభ సభ్యులు మేడపాటి రఘునాథరెడ్డి ఎంపీ నిధులు నుండి రూ.15 మంజూరు అయ్యాయని జడ్పిటిసి దొండా రాంబాబు తెలిపారు. ఆదివారం దొండా రాంబాబు మాట్లాడుతూ మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ సహకారంతో ఈ నిధులు మంజూరయ్యాయి అని అన్నారు. ఈ నదులు కొండెంపూడిలో స్మశాన వాటికకు రూ.10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మిస్తున్నామన్నారు. ప్రస్తుతం ఈ పనులు జరుగుతున్నాయి. అలాగే వడ్డాది లో వ్యవసాయ పొలాలకు వెళ్లే రహదారులు లో రూ.5లక్షలతో సోలార్ లైట్లు ఏర్పాటు చేస్తామన్నారు.




## మట్టి లారీ పట్టివేత



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పాలకొండ పరిసర ప్రాంతాల్లో శనివారం రాత్రి కంకర మట్టితో తరలిస్తున్న లారీని సబ్ కలెక్టర్ స్వప్నల్ పవర్ జగన్నాథ్ పట్టుకొని సీజ్ చేశారు. ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక కంకర మట్టి తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ విషయంలో సహించేది లేదన్నారు.పాలకొండ పోలీస్ ఎస్సై ప్రయెగా మూర్తి కేసు నమోదు చేసి లారీ ని సీజ్ చేశారు.

## ఇండస్ట్రీలు ఏర్పాటు వల్ల ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయి

– శ్రీసత్యగౌరి రైస్ మిల్లును ప్రారం భించిన ప్రభుత్వ విప్ జగదీశ్వరి – ప్రముఖ వైద్యులు డాక్టర్ రామ్మోహ నరావు,ఎంపీపీ రామారావు
– శ్రీనివాసరావు, మధు, పురుషోత్తం నాయుడు, తవిటినాయుడు, రాంబాబులు





గరుగుబిల్లి, డిసెంబర్ 14, మేజర్ న్యూస్:ఇండస్ట్రీలు ఏర్పాటు వల్ల ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపడతాయని కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి అన్నారు.మండల పరిధి లోని చిలకాం గ్రామంలో ఆధునిక టెక్నాలజీతో ద్వారపురెడ్డి సత్యనారా యణ (సత్తిబాబు),ద్వారపురెడ్డి గౌరమ్మలు ఏర్పాటు చేసిన శ్రీసత్య గౌరీ రైస్ మిల్లును ఆదివారం కురు పాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి ప్రారంభించారు.

ఈ సందర్భంగా శ్రీసత్య గౌరీ రైస్ మిల్లు విజయవంతంగా నడవాలని కోరుతూ ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి, ప్రముఖ వైద్యులు డాక్టర్ ద్వారపురెడ్డి రామ్మోహనరావు, పార్వతిపురం మన్యం జిల్లా భారతీ య జనతా పార్టీ అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు,మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామా రావు,పార్వతీపురం మన్యం జిల్లా రైస్ మిల్లుల సంఘం అధ్యక్షులు బురాడ రామ్మోహనరావు(రవి మాస్టారు),రాష్ట్ర కొప్పల వెలమ సంక్షేమము మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు మర్రాపు పురుషోత్తం నాయుడు,మరడాన తవిటి నాయుడు,రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి తవిటినాయుడు (రాంబాబు) తోపాటు శ్రీసత్యగౌరీ రైస్ మిల్ యజ మాని ద్వారపురెడ్డి సత్యనారాయణ (సత్తిబాబు),మాజీ ఎంపీపీ ద్వారపురెడ్డి గౌరమ్మ తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆధునిక మరియు సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటుచేసిన యంత్రాలను తదితర వాటి గురించి ప్రభుత్వ విప్ జగదీశ్వరికి శ్రీసత్య గౌరీ రైస్ మిల్లు యజమాని ద్వారపురెడ్డి సత్యనారాయణ (సత్తిబాబు), ద్వారపురెడ్డి చంద్ర శేఖర్ లు వివరించారు.అనంతరం జరిగిన సమావేశంలో శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి మాట్లాడుతూ ధాన్యం ఎక్కువగా పండించిన ప్రాంతాల్లో రైస్ మిల్లులు ఏర్పాటు చేయడం వల్ల రైతులకు ఎంతో ఉపయోగమని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆర్నిపల్లి గంగాధరనాయుడు, ఏగిరెడ్డి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న పిడిఎఫ్ రైస్ పట్టుకున్న పోలీసులు




పాచిపెంట, డిసెంబర్ 14, మేజర్ న్యూస్ : ఆంధ్ర ఒడిస్సా సరిహద్దు చెక్ పోస్ట్ పి కోనవలస వద్ద లారీలో అక్రమంగా తరలిస్తున్న పిడిఎఫ్ రైస్ ఎస్ ఐ కే వెంకట సురేష్ పట్టుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలు పోలీసులు కథనం ప్రకారం పాచిపెంట పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం తేదీ 13 న సాయంత్రం సుమారు 6:30 గంటల సమయంలో పి కోనవలస చెక్ పోస్ట్ సమీపంలో పార్వతిపురం మండలం తాళ్లబురిడి రైస్ మిల్లు వద్ద నుండి ఏపీ 35 ఎక్స్ 5499 నంబరు గల లారీలో సుమారు 500 బస్తాల పిడిఎస్ రైస్‌ను లోడ్ చేసుకుని ఒడిశా రాష్ట్రం జైపూర్ కు తీసుకు వెళ్తుండగా చెక్ పోస్ట్ వద్ద పట్టుకోవడం జరిగింది. పిడిఎస్ రైసు మొత్తం 25 టన్నులు ఉండి దాని విలువ సుమారు 9,50,000రూపాయలు గా ఉంటుందన్నారు. ఈ విధంగా అక్రమంగా పిడిఎస్ రైస్‌ను తరలించడం నేరం కనుక వాహన డ్రైవర్ మరియు రైస్ మిల్ ఓనర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము. పట్టుబడిన పిడిఎస్ రైస్‌ను, లారీలు సీజ్ చేయడం జరిగింది. తదుపరి చర్య నిమిత్తం పిడిఎస్ రైస్‌ను సి ఎస్ డి టి కి అప్పగించడం జరిగిందని ఎస్ఐ వెంకట సురేష్ విలేకరులకు తెలిపారు.

## పల్స్ పోలియో కార్యక్రమంకు ఏర్పాట్లు : వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమలప్రసాద్



**గరుగుబిల్లి, డిసెంబర్ 14, మేజర్ న్యూస్ :** ఈనెల 21వ తేదీన నిర్వహిం చనున్న పల్స్ పోలియో కార్యక్రమం కు అవ సరమైన ఏర్పాట్లు చేస్తు న్నామని గరుగుబిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమలప్రసాద్ వెల్లడించారు. ఈమేరకు ఆది వారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేసేందుకు మండల స్థాయి అధికా రులతో పాటు, గ్రామ పంచాయతీల పరిధిలోని వైద్య సిబ్బందితో త్వరలోనే సమావేశం ఏర్పాటు చేయ ను న్నామని తెలిపారు. అయిదు సంవ త్సరాలలోపు పిల్లలం దరికీ ఈ నెల 21వ తేదీన జరగబోయే పల్స్ పోలియో కార్యక్రమంలో వైద్య సిబ్బంది పల్స్ పోలియో చుక్కలను వేయడం జరుగుతుందని డాక్టర్ ఎన్ ఎంకె తిరుమలప్రసాద్ స్పష్టం చేశారు. అయిదు సంవత్సరాలలోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేసేందుకు ఆయా గ్రామాల్లో పల్స్ పోలియో కేంద్రాలను ఏర్పాటు చేశా మన్నారు. లక్ష్యానికి మించి పల్స్ పోలియో చుక్కలు వేసేలా అవసర మైన చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి తెలియజేయడం జరుగుతుందన్నారు. పల్స్ కార్యక్రమంకు సంబంధించి ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేస్తున్నామ న్నారు. ఆయా శాఖల అధికారుల సమన్వయంతో పల్స్ పోలియో కార్యక్రమం విజయ వంతం చేసేందుకు చర్యలు చేపట్ట నున్నామని డాక్టర్ తిరుమలప్రసాద్ వెల్లడించారు.

## నూతులపాటి భరత్ భూషణ్ రాజ్‌కు అరుదైన గౌరవం




**పాలకొండ, మేజర్ న్యూస్ :** దళిత కవి, రచయిత, సామజిక ఉద్యమ నేత నూతులపాటి భరత్ భూషణ్ రాజ్ (కన్వీనర్, ఉత్తరాంధ్రా ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల ఐక్య వేదిక)కు అరుదైన రాష్ట్ర స్థాయి గౌరవ పురస్కార అవార్డు లభించింది. ఆయనకు ఆదివారం గుంటూరులో ప్రముఖ దళిత కవి స్వర్గీయ కుసుమ ధర్మన్న స్మారక సాహిత్య రాష్ట్ర అవార్డు లభించింది. మాజీ హోం మంత్రి మేకతోటి సుచరిత, మాజీ ఎస్సి కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్,మాజీ ఎంపీ హర్ష కుమార్, ప్రస్తుత ఎస్సి మాల కార్పొరేషన్ చైర్మన్ విజయకుమార్, మాలమహాసభ జాతీయ అధ్యక్షులు మల్లెల వెంకట్రావు, గోళ్ళ అరుణ్ కుమార్ చేతులు మీదుగా ఈ పురస్కార గౌరవం లభించింది. దళిత సాహిత్యంలో భరత్ భూషణ్ తనదైన శైలితో జాతిని మేల్కొలపుతున్నా రని పెద్దలు ప్రశాంశించారు, ఈవార్డు తనకి రావడం పట్ల భరత్ భూషణ్ కృతజ్ఞతలు తెలిపారు. దళిత సాహితీ సేవలో తన బాధ్యత పెంచింది అని ఒక ప్రకటనలో తెలిపారు.

## రేపటి నుంచి తోటపల్లిలో
# ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభం

– కార్యనిర్వహణ అధికారి బండ్లమూడి శ్రీనివాస్ వెల్లడి – ధనుర్మాస ఉత్సవాలు సందర్భంగా ప్రత్యేక పూజలు
– వచ్చే ఏడాది జనవరి 14 వరకు ధనుర్మాస ఉత్సవాలు





**గరుగుబిల్లి, డిసెంబర్ 14, మేజర్ న్యూస్ :** ఉత్తరాంధ్రలో చిన తిరుపతిగా ప్రసిద్ధి చెందిన తోటపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి మరియు పద్మావతి అమ్మవారి ఆలయాల్లో ఈనెల 16వ తేదీ నుంచి ధనుర్మాస ఉత్సవాలు నిర్వహించేందుకు దేవస్థానం



అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు.ధనుర్మాస ఉత్సవాల ను వచ్చే ఏడాది జనవరి 14వ తేదీ వరకు నిర్వహించనున్నా మని దేవస్థానం కార్య నిర్వ హణాధికారి బండ్లమూడి శ్రీనివాస్ ఆదివారం విలేకరులకు తెలిపారు. ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, మంగళశాసనాలు, విశేష హోమాలు, తదితర పూజా కార్యక్ర మాలను నిర్వహించడం జరుగు తుందని పేర్కొన్నారు.అదే విధంగా ధనుర్మాస ఉత్సవాలు సందర్భంగా నెలరోజులు పాటు శ్రీవెంకటేశ్వర స్వామి మరియు పద్మావతి అమ్మ వారి ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని దేవస్థానం కార్య నిర్వహణ అధికారి బండ్లమూడి శ్రీనివాస్ తెలిపారు.శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు వి వి అప్పలాచార్యులు ఆధ్వర్యంలో తిరుప్పావై సేవలు మరియు విశేష పూజలు, జరుగుతాయన్నారు.ప్రతీ రోజు శ్రీస్వామివారి తిరువీధి మహో త్సవ కార్యక్రమము జరుగుతుందని పేర్కొన్నారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీస్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

# భీమవరంలో అమరవీరుడు బంధాపు ఈశ్వరప్రసాద్ విగ్రహ ఆవిష్కరణ.!



**మెరక ముడిదాం డిసెంబర్ 14 మేజర్ న్యూస్ :** అభిమానానికి ఎల్లలు లేవని చెప్పడానికి అమరవీరుడు బంధాపు. ఈశ్వర ప్రసాద్ విగ్రహ ఆవిష్కరణ కు స్వచ్ఛందంగా స్థలాన్ని అందించిన పేరిచర్ల శ్రీనివాస రావు శీనుబాబు దాన గుణమునే ఉదాహరణగా చెప్పవచ్చును. అభిమానం అంటే ఒక వ్యక్తి పట్ల ఉండే ఆరాధన, దీనికి హద్దులు లేవని నిరూపించాడు భీమవరం గ్రామానికి చెందిన పేరిచర్ల.శ్రీనివాసరావు ఉరఫ్ శ్రీనుబాబు మరియు ఆర్మీ జవాన్ బంధాపు. ఈశ్వర ప్రసాద్ బంధువులు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మెరకముడిదాం మండలం, భీమవరం గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ బంధాపు. ఈశ్వరప్రసాద్ 16-12-2024న దేశసేవలో అమరవీరులయ్యారు. వారి త్యాగానికి చిరస్మరణీయం గా, ఎప్పటికీ గుర్తుండి పోయేలా, భారతదేశం గర్వించే విధంగా, అమరవీరుడు బంధాపు. ఈశ్వరప్రసాద్ విగ్రహాన్ని భీమవరం గ్రామంలో ఆదివారం ఆవిష్కరించారు. విగ్రహ ఏర్పాటు కు పేరిచర్ల . శ్రీని వాసరావు స్థలం ఉచితంగా అందించగా, దివంగత ఆర్మీ జవాన్ బంధువులు విగ్రహాన్ని ఏర్పాటు చేసి, అమర వీరునకు ఘనమైన నివాళులు అర్పించారు. ఈ విగ్రహాన్ని అమరవీరుడు ఈశ్వరప్రసాద్ బంధువులు స్వయంగా ఏర్పాటు చేయడం జరిగింది . పేరిచర్ల. శ్రీనివాసరావు శీనుబాబు వారి సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఆర్మీ జవాన్ త్యాగం, ధైర్యసాహసాలు రాబోయే తరాలకు స్ఫూర్తిగా నిలవాలనే ఉద్దేశంతో ఈ విగ్రహాన్ని ప్రతిష్ఠించినట్లు బంధువులు తెలిపారు. విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంనకు ప్రజా ప్రతినిధులు, బంధువులు, స్నేహితులు, మాజీ సైనిక సంఘం సభ్యులు, అభిమానులు మరియు గ్రామ ప్రజలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ అమరవీరుడు బంధాపు. ఈశ్వరప్రసాద్ సేవలు ఎన్నటికీ మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యువత పెద్ద సంఖ్యలో పాల్గొని అమరవీరుడికి ఘన నివాళులు అర్పించారు. ఈ విగ్రహం ఏర్పాటు యువతలో దేశభక్తి భావాలను పెంపొందించి పలువురుకి స్ఫూర్తిగా నిలుస్తుందని ఈ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు అభిప్రాయపడ్డారు

## గరుగుబిల్లిలో ఆర్ఎస్ఎస్ శత వసంతాల వేడుకలు



**గరుగుబిల్లి, డిసెంబర్ 14, మేజర్ న్యూస్ :** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) శత వసంతాల వేడుకలను ఆదివారం మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పెదిరెడ్డి అశోక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శతాబ్ది ఉత్సవాలలో భాగంగా హిందూ సమ్మేళనాలు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మూడు జిల్లాల విభాగ్ కార్యవర్గ సభ్యులు కె వి రమణమూర్తి మాట్లాడుతూ ఈకార్యక్రమం ముఖ్య ఉద్దేశం హిందువులు ఐక్యతగా ఉండాలని, మనం మన పూర్వీకుల వలె కుటుంబ వ్యవస్థను కలిగి ఉండాలని, అదే విధంగా ఐకమత్యంగా ఉండాలన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించాలని, ప్రకృతి వ్యవసాయ మార్గంలో నడవాలని, రాజకీయాలకు అతీతంగా కులమతాలకు అతీతంగా హిందువులందరూ కలిసి ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో గుల్ల కాశి నాయుడు,చందక సింహాచలం నాయుడు, మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పెదిరెడ్డి అశోక్, బిజెపి నాయకులు తుమ్మగుంట శంకర్రావు, కలిశెట్టి నరసింగరావు, ఉద్దవోలు సత్యనా రాయణ, గరుగుబిల్లి మండల పెద్దలు,ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గౌరీ నాయుడుకు ఆత్మీయ సత్కారం



లక్క వరపు కోట, డిసెంబర్ 14 (మేజర్ న్యూస్) : మిస్సెస్ ఏ.వి.ఎన్. కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో విశాఖపట్నం లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో యువ సాహితీవేత్త ,రాచకొండ నరసింహ శర్మ సాహితీ సంస్థ ఉపాధ్యక్షుడు, సోమ సుందర్ లిటరరీ ట్రస్ట్ కన్వీనర్, ఎల్ కోట మండలం కిత్తన్నపేట గ్రామానికి చెందిన డాక్టర్ కిలారి గౌరీ నాయుడు ఆత్మీయ అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం వాలంటీర్లను ఉద్దేశించి ప్రత్యేక ప్రసంగం చేశారు. జాతీయ సేవా పథకం ద్వారా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలపై విద్యార్థులకు అవగాహన కల్పిం చారు. ప్లాస్టిక్ వాడటం వలన అనర్థాలు, పర్యావరణ పరిరక్షణ, ఆహారపు అలవాట్లు, బాల కార్మిక వ్యవస్థ, బాల్యవివాహాలు, మానవ హక్కులు వంటి అంశాలపై ప్రజలను ఏ విధంగా చైతన్యవంతం చేయాలో విద్యార్థులకు సూచనలు సలహాలు గౌరీ నాయుడు అందించారు. మత్తు పదార్థాలకు నేటి యువత ఎందుకు ఆకర్షితులవుతున్నారు తద్వారా పరిణామాలను విద్యార్థులకు గౌరీ నాయుడు వివరించి వారిలో చైతన్యాన్ని నింపారు. ప్రతి విద్యార్థి వారు నివసిస్తున్న గ్రామంలో ప్రజలను చైతన్యవంతం చేయటంలో కృషి చేయాలని తద్వారా ఆదర్శవంతమైన సమాజం రూపుదిద్దుకుంటుందని గౌరీ నాయుడు విద్యార్థులకు తెలిపారు. ముగింపు సమావేశంలో విశాఖపట్నం 32వ కార్పొరేటర్ కందుల నాగరాజు, మిస్సెస్ ఏ.వి.ఎన్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ కృష్ణకుమారి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీమతి గాయత్రి , బాల వికాస్ ఫౌండేషన్ ప్రతినిధి డాక్టర్ బాబ్జి తదితరులు గౌరి నాయుడుని ఘనంగా సన్మానించి అభినందించారు.

## కోటి సంతకాలు తరలింపు విజయవంతం చేయాలి



**గుర్ల, నవంబర్ 14 (మేజర్ న్యూస్) :** నేడు జిల్లా కేంద్రం నుండి రాష్ట్ర కార్యాలయానికి మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా సేకరించిన కోటి సంతకాల పత్రాలను తరలించే కార్యక్రమంలో మండల నేతలు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర వైసిపి పార్టీ ప్రధాన కార్యదర్శి ,విజయనగరం,రాజాం నియోజకవర్గ పరిశీలకులు కే.వి.సూర్యనారాయణ రాజు(పులి రాజు) పిలుపునిచ్చారు. ఆదివారం గుర్ల పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పులి రాజుగారు మాట్లాడుతూ నేడు అనగా15వ తేదీన సోమవారం నాడు ఉదయం 10 గంటలకు జరగబోయే కోటి సంతకాల సేకరణ పత్రాలు జిల్లా పార్టీ నుంచి రాష్ట్ర కార్యాలయానికి అందజేసే కార్యక్రమానికి విజయనగరం సీఎంఆర్ జంక్షన్ దగ్గర నుండి ర్యాలీ ప్రారంభమవుతుందని అక్కడ ఉన్న వైయస్సార్ విగ్రహానికి నివాళులు అర్పిస్తారన తెలిపారు. అక్కడినుండి కన్యకా పరమేశ్వరి ఆలయం మీదగా మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి రాష్ట్ర కార్యాలయానికి తరలించే కార్యక్రమం జరుగుతోందని తెలిపారు. కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు బొత్స సత్యనారాయణ, జిల్లా పరిషత్ చైర్మన్ చిన్న శ్రీను, మాజీ ఎంపీ వెళ్ళు చంద్రశేఖర్ జిల్లా ముఖ్య నేతలు పాల్గొని ఉన్నారని తెలిపారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి మండల పార్టీ ముఖ్య నాయకులు, సర్పంచులు, వైస్ సర్పంచులు, ఎంపీటీసీలు, మెంబర్లు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోమండల పార్టీ అధ్యక్షులు పొట్నూరు సన్యాసినాయుడు, ఎంపిపి పొట్నూరు ప్రమీల, బెల్లాన బంగారునాయుడు, మంత్రి వెంకటరమణ,సోషల్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో విద్యార్థులకు ఆటల పోటీలు



**గరుగుబిల్లి, డిసెంబర్ 14, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదేశాల మేరకు ఆదివారం చదవడం మాకిష్టం కార్య క్రమంను నిర్వహించారు. చదవడం మాకిష్టం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు చదువుపై ఆసక్తి కలిగించడంతోపాటు ఆటల పోటీల ను నిర్వహించారు. ఈసందర్భంగా శాఖా గ్రంథాలయం నిర్వాహకులు నల్ల మధుసూదనరావు మాట్లాడు తూ గ్రంథాలయాల్లో విద్యార్థులకు ఉపయోగపడే పలురకాల పుస్తకాలు ఉన్నాయని వీటిని చదువుకోవాలని కోరారు. పోటీ పరీక్షలకు ఉపయోగ పడే పుస్త కాలు సిద్ధంగా ఉన్నాయ న్నారు. గ్రంథాలయములో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదేశాలు మేరకు నిర్వహిస్తున్న చదవడం మాకిష్టం కార్యక్రమమును విజయవంతంగా నిర్వహించడంతో పాటు విద్యా ర్థులకు ఆటలపోటీలు తోపాటు చదువుపై ఆసక్తి కలిగిం చేలా పలు కార్యక్రమాలు నిర్వహిం చడం జరిగిందన్నారు. ప్రస్తుతం నిర్వహించిన చదవడం మాకిష్టం కార్యక్రమంలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని గ్రంథాలయం నిర్వాహకులు మధుసూదన రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ సీపీ బొబ్బిలి నియోజకవర్గ శ్రేణులు విజయనగరం రావాలి



**బొబ్బిలి, డిసెంబర్,14: మేజర్ న్యూస్ :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కోటి సంతకాల సేకరణ కార్యక్రమం పూర్తయ్యిందని మాజీ ఎమ్మెల్యే శంభంగి వెంకట చిన అప్పలనాయుడు తెలిపారు. విజయనగరం జిల్లా నియోజక వర్గాల పరిధిలో సేకరించిన సంతకాలను 15 వ తేదీ అనగా సోమవారం ఉదయం 10:00 గంటలకు విజయనగరం రైల్వే స్టేషన్ రోడ్డు సిఎంఆర్ షాపింగ్ మాల్ జంక్షన్ వద్దనుండి కన్యకా పరమేశ్వరి కోవెల మీదుగా మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ వెళ్లి అక్కడి నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయమునకు తరలించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమమునకు కాంగ్రెస్ పార్టీ బొబ్బిలి నియోజకవర్గం వివిధ హోదాల్లో ఉన్న ముఖ్య నాయకులు జడ్పిటిసిలు ఎంపీటీసీలు ప్రెసిడెంట్లు కౌన్సిలర్లు ఇంచార్జ్లు సోషల్ మీడియా కార్యకర్తలు. పార్టీ కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున విజయనగరం రైల్వే స్టేషన్ రోడ్డు సిఎంఆర్ షాపింగ్ మాల్ వద్దకు ఉదయం 10 గంటలకు చేరుకోవాలని శంభంగి తెలిపారు.

## బాడంగి గ్రంథాలయంలో 'చదవడం మాకిష్టం' కార్యక్రమం



**బాడంగి, డిసెంబర్ 14, మేజర్ న్యూస్ :** బాడంగి గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి ఆర్. దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం 'చదవడం మాకిష్టం' కార్యక్రమం క్రమబద్ధంగా నిర్వహించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ ఆదివారం విద్యార్థినీ విద్యార్థులకు పుస్తక పఠనం ద్వారా చదువుపై ఆసక్తి పెంపొందించేలా మార్గనిర్దేశం చేయడంతో పాటు కంప్యూటర్ బేసిక్స్లు శిక్షణ కూడా అందించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆర్. దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ, విద్యార్థులు మాత్రమే కాకుండా ప్రజలందరూ బాడంగి గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకుని జ్ఞానార్జనకు ఉపయోగించుకోవాలని కోరారు. గతంలో బాడంగి గ్రంథాలయంలో చదివిన పలువురు విద్యార్థులు, పాఠకులు నేడు మంచి ఉద్యోగాలు సాధించి ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. గ్రంథాలయాలు సమాజ అభివృద్ధికి బలమైన పునాదిగా నిలుస్తాయని ఆయన అన్నారు.

# గొలుసు దుకాణాలపై 94 కేసులు



**పూసపాటిరేగ, డిసెంబరు 14, మేజర్ న్యూస్ :** భోగాపురం ఎక్సైజ్ శాఖ పరిధిలో గత ఏడాదిఅక్టోబర్ 01, 2024 నుండి 15 2025, ఆగస్టు 15 వరకు పూసపాటిరేగ మరియు భోగాపురం మండలాల్లో నమోదైన అనాధికార మద్యం కేసుల్లో మొత్తం 94 కేసులను శనివారం జరిగిన నేషనల్ లోకాదలత్ లో సెటిల్ చేయడం జరిగిందని సీఐ రవికుమార్ తెలిపారు. మొత్తం రూ.3,61,722/- (మూడు లక్షల అరవై ఒక వెయ్యి ఏడు వందల ఇరవై రెండు రుపాయలు) అపరాధ రుసుముగా కట్ట జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు. .

# బీమా రంగంలో ఎఫ్‌డిఐ పెంపు అవాంఛనీయం

**– ఎఐఐఇఎ విజయనగరం బ్రాంచ్ కార్యదర్శి శరత్ కుమార్**

**విజయనగరం కార్పొరేషన్ డిసెంబర్ 14: మేజర్ న్యూస్ :** ప్రస్తుతం బీమా రంగంలో వినియోగిస్తున్న మొత్తం మూలధనంలో విదేశీ పెట్టుబడుల వాటా కేవలం సుమారు 32 శాతమేనని ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్(ఎఐఐఇఎ) విజయనగరం బ్రాంచ్ కార్యదర్శి ఎం.వి. శరత్ కుమార్ అన్నారు.ఇలాంటి పరిస్థితుల్లో కేంద్రమంత్రి వర్గం ఎఫ్ డిఐ పరిమితిని 100 శాతానికి పెంచడం అవాంఛనీయమని అన్నారు. అలాగే విదేశీ మూలధనానికి పూర్తిస్థాయి స్వేచ్ఛ ఇవ్వడం అవివేకమైన చర్య అని చెప్పారు. ఈ నిర్ణయం భారత ఆర్థిక వ్యవస్థకు మాత్రమే కాకుండా, దేశీయ బీమా సంస్థలకు కూడా తీవ్రమైన దుష్పరిణామాలను తీసుకువస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. బీమా రంగంలో ఎఫ్ డిఐ పరిమితిని పెంచే నిర్ణయాన్ని ఎఐఐఇఎ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని చెప్పారు. ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తుందని తెలిపారు .అలాగే ఇన్సూరెన్స్ యాక్ట్ 1938, ఎల్ఐసి యాక్ట్ 1956, ఐఆర్ డిఎ యాక్ట్ 1999లకు ప్రతిపాదిస్తున్న సవరణలను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని తమ అసోసియేషన్ హెచ్చరిస్తుందని శరత్ కుమార్ అన్నారు.

# కొండకెంగువ మాజీ సర్పంచ్ మృతి



**రామభద్రపురం, డిసెంబరు 14(మేజర్ న్యూస్) :** కొండకెంగువ మాజీ సర్పంచ్ మృతి మండల పరిధిలోని కొండకెంగువ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ కంచుబిల్లి ఆప్పారావు (78) ఆదివారం ఉదయం మృతిచెందారు. ఇతను గత వారం రోజులుగా ఆనారోగ్యానికి గురై తుదిశ్వాస విడిచారు. ఇతని మృతదేహానికి బొబ్బిలి ఎమ్మెల్యే బేబీనాయన, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు మడక తిరుపతిరావు, జిల్లా సర్పంచ్ సంఘం ఆధ్యక్షులు మజ్జి రాంబాబు, టీడీపీ నాయకులు కనిమెరక శంకరరావు, తాడ్డి శ్రీనివాసరావు తదితరులు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన బంధువులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**– మండలాల్లోనూ పిజిఆర్ఎస్ – మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలి – జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి**



**విజయనగరం, డిసెంబర్ 14: మేజర్ న్యూస్ :** సోమవారం ఉదయం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం-పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కార్యక్రమం జరుగుతుందని, అన్ని శాఖల జిల్లా అధికారులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలని చెప్పారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోను చెక్ చేసుకోవచ్చన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్‌ను వాట్స్‌అప్‌లో అందజేస్తున్నామని, ఎండార్స్మెంట్‌ను రిజిస్టర్ పోస్ట్ ద్వారా సంబంధిత చిరునామాకు పంపిస్తున్నామని చెప్పారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్‌గా పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రకటనలో కోరారు.

మండలాల్లోనూ పిజిఆర్ఎస్ : మండలాలు, మున్సిపాలిటీల్లో కూడా పీజీఆర్ఎస్ కార్యక్రమం జరుగుతుందనీ, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించు కోవాలి. అర్జీదారులు మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చన్నారు. అర్జీదారుల తమ అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ ను సంప్రదించవచ్చని సూచించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## గురుభక్తికి పులకించిన ప్రొఫెసర్

## శిష్యుడు రాసిన ఆంగ్ల పుస్తకాన్ని గురువుకి అంకితం



**చీపురుపల్లి డిసెంబర్ 14 (మేజర్ న్యూస్) :** తనకు డిగ్రీలో ఫిలాసఫీ పాఠాలు బోధించిన గురువును గుర్తుంచుకున్న ఆ శిష్యుడు తాను రాసిన "పోర్ట్రయల్ అఫ్ విమెన్ ఇన్ ఠాగూర్" ఆంగ్ల పుస్తకాన్ని ఆంధ్రా విశ్వవిద్యాలయం ఫిలాసఫీ డిపార్ట్మెంట్ రిటైర్డ్ ప్రొఫెసర్ జీవీ రాజు (96)కు గరివిడిలో అందజేశారు. ఆదివారం ప్రొఫెసర్ జీవీ రాజు నివాసిత గృహంలో అతి నిరాడంబరంగా ఈ కార్యక్రమం జరిగింది. శ్రీకాకుళంలో డాక్టర్ బీఆర్ అంబెద్కర్ విశ్వవిద్యాలయం ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్న మండలంలోని వంగపల్లిపేట నివాసి డాక్టర్ కె హరికిషన్ తాను రాసిన పుస్తకాన్ని అతనికి అంకితమిచ్చారు. ఈ సందర్భంగా హరికిషన్ మాట్లాడుతూ ప్రొఫెసర్ జీవీ రాజు తనతో పాటు వేలాది మందికి ఉన్నత చదువులకు ప్రేరణ ఇచ్చారన్నారు. ఇంకా ఎంతోమంది విద్యార్థులకు పరిశోధన చేయడానికి మార్గదర్శకులుగా నిలిచారన్నారు. నేటికీ ఎంతో మంది విద్యార్థులుకు పరిశోధనలో తన సలహాలు, సూచనలు అందిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా తనకు పుస్తకాన్ని అంకితం చేసిన హరికిషన్ ను ప్రొఫెసర్ జీవీ రాజు సత్కరించారు.

## క్రికెట్ పోటీల్లో చీపురుపల్లి పై మెరకముడిదాం విజయం .!



మెరకముడిదాం డిసెంబర్ 14 మేజర్ న్యూస్. ఉపాధ్యాయ క్రికెట్ పోటీల్లో మెరకముడిదాం మండల ఉపాధ్యాయ జట్టు చీపురుపల్లి ఉపాధ్యాయ జట్టు పై 110 పరుగులు తేడాతో ఘన విజయం విజయం సాధించింది. క్రీడలు అనేవి శారీరక శ్రమతో కూడిన , వినోద భరతమైన మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి. ఈ క్రీడలు ఇటీవల అన్ని ప్రభుత్వ సంస్థల ఉద్యోగులు పాల్గొనటం చూస్తున్నాం. ఈ కోణంలో ఆదివారం గరివిడి లో జరిగిన డివిజన్ స్థాయి "లెదర్ కుట్లు బాల్" తో జరిగిన ఉపాధ్యాయుల క్రికెట్ పోటీల్లో మెరకముడిదాం జట్టు చీపురుపల్లి జట్టు పై 110 పరుగుల ఆధిక్యం తో విజయం సాధించింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న మెరకముడిదాం జట్టు15 ఓవర్లకు నిర్ణీత సమయానికి 217పరుగులు సాధించి ప్రత్యర్థి చీపురుపల్లి జట్టు పై పట్టు సాధించింది. రెండవసారి బ్యాటింగ్ మొదలు పెట్టిన చీపురుపల్లి జట్టు 8 వికెట్ల నష్టపోయి 107 పరుగులతో సరిపెట్టుకుంది. దీంతో మెరకముడిదాం జట్టు110 పరుగుల ఆధిక్యం తో విజయం సాధించింది. గోపన్నవలస హై స్కూలు లో సోషల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న ఉపాధ్యాయుడు బూరి. తవిటి నాయుడు మాస్టారు 14 సిక్స్ లు, 4 ఫోర్లు తో 116 రన్స్ చేసి నాటౌట్ బ్యాట్స్ మెన్ గా నిలిచి టీమ్ గెలుపు కు కారకులైనారు. చదువుల్లోనే కాదు క్రీడల్లోనూ ఉపాధ్యాయులు రాణించగలరని, తవిటి నాయుడు మాస్టారు ఆడి చూపించారు. తవిటినాయుడు మాస్టారికి, మండల విద్యాశాఖ అధికారులు ఎం చంద్రశేఖర్, టీ. ధర్మ శ్రీనులు, సహచర ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

# అగ్ని బాధితులకు రెడ్ క్రాస్ సంస్థ వితరణ




తెర్లాం, డిసెంబర్ 14 మేజర్ న్యూస్ : విపత్తు సమయాలలో 'మేము సైతం' అంటూ ముందుకు వచ్చి వితరణ చేస్తున్నా ఏకైక సంస్థ రెడ్ క్రాస్ సంస్థ అలాంటి సంస్థను తెర్లాం మండలానికి పరిచయం చేసిన తాసిల్దార్ జి హేమంత్ కుమార్ సేవలు హాట్సాఫ్. మండలంలో 164 మంది రెడ్ క్రాస్ సంస్థలో శాశ్వత సభ్యులుగా నమోదు చేయించి తెర్లాం మండలం తరుపున 2 లక్షల 67 వేల రూపాయలను ఆ సంస్థకు అప్పగించే బాధ్యతలు చేపట్టిన తాసిల్దార్ హేమంత్ కుమార్ సేవలు ప్రశంసనీయం అలాగే ఇటీవల డి గదబవలస గ్రామానికి చెందిన వ్యక్తి శ్రీకాకుళం హాస్పిటల్ లో ఉన్నప్పుడు అతనికి ప్లేట్లో అవసరమైనప్పుడు సర్పంచ్ జాబాన రమేష్ విషయం తాసిల్దార్ తీసుకురాగా తక్షణమే స్పందించి ఆయన రెడ్ క్రాస్ సంస్థను తో మాట్లాడి ప్లేట్లను సమకూర్చడం నిజంగా అతనికి ఆ కుటుంబం రుణపడి ఉందని చెప్పక తప్పదు. అందులో భాగంగా కే సీతారాంపురం గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి సమయంలో ఘోర అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన అగ్ని బాధితులకు అనేక రకాలుగా వస్తువులు వితరణ చేసేందుకు ఆహ్వానించారు. అగ్ని బాధితులకు వంట సామాగ్రి బ్లాంకెట్స్ అలాగే తాత్కాలిక వసతి ఏర్పాటు చేసుకునే నిమిత్తం టా ర్పాలెన్స్ అందించారు .ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సంస్థ వారు మాట్లాడుతూ ఈ సంస్థ ఎప్పుడు కూడా విపత్తు సమయంలో బాధితులకు అండగా నిలుస్తుంది అన్నారు. ఇది ఇక్కడే కాకుండా దేశవ్యాప్తంగా దేశస్థాయిలో రాష్ట్రపతి రాష్ట్ర స్థాయిలో గవర్నర్ జిల్లా స్థాయిలో కలెక్టర్ మండల స్థాయిలో తాసిల్దారు వారి ఆధ్వర్యంలో నడుస్తుంటాయని తెలిపారు. ఎన్నో కార్యక్రమాల్లో మేము సహాయ సహకారాలు అందించినప్పటికీ తెర్లా %శీ% మండలంలో హేమంత్ కుమార్ మా సంస్థకు ఎనలేని సేవలు అందిస్తున్న వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు .మరి ఇలాంటి పరిస్థితుల్లో మాకు సమాచారం ఇచ్చి మా ద్వారా బాధితులకు చంద్రు ను కో నూలు పోగుల మేము చేసిన వితరణ వారికి ఏదో విధంగా సహకరిస్తుందని ఆలోచనతో ఈరోజు ఈ వితరణ కార్యక్రమంలో పాల్గొన్నందుకు ఆనందంగా ఉందన్నారు .కార్యక్రమంలో వారితో పాటు డిప్యూటీ తాసిల్దార్ గోంగాడ సత్యనారాయణ ఆర్ ఐ ఎం. కృష్ణమూర్తి నాయుడు గ్రామ సర్పంచ్ ఎంపీటీసీ పెద్దలు మండల వీఆర్వోలు సువ్వాడ నరసింహా నాయుడు ముచ్చి తిరుపతిరావు సబ్బిశెట్టి శ్రీనివాసరావు ఆ మిటి శ్రీనివాసరావు సుధా దుమ్మెద రాము ఏగొటి అప్పారావు లోచర్ల గణపతి సంఘ ప్రతినిధులు రెడ్ క్రాస్ సంస్థ సభ్యులు బాధితులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మున్సిపల్ కార్యాలయంలో పీజీ ఆర్ఎస్



విజయనగరం కార్పొరేషన్ డిసెంబర్ 14: మేజర్ న్యూస్ : విజయనగరం నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ( పీజీ ఆర్ ఎస్) నిర్వహిస్తామని కమిషనర్ పల్లి నల్లనయ్య తెలిపారు. ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరుగుతుందని చెప్పారు. నగర పాలక సంస్థ కు చెందిన అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. నగర ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

**నేడు పొట్టి శ్రీరాములు వర్ధంతి :** సోమవారం ఉదయం 9 గంటలకు పొట్టి శ్రీరాములు వర్ధంతి సభ నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహిస్తామని కమిషనర్ నల్లనయ్య తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన : ఎమ్మెల్యే గౌతు శిరీష



**పలాస, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) చెక్కులను పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష లబ్ధిదారులకు అందజేశారు.ఆదివారం పలాస శాసన సభ్యులు గౌతు శిరీష సిఫార్సు ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధికి పంపించిన దరఖాస్తులలో నలుగురు లబ్ధిదారులు అయిన లేటు పొందర దామోదర రావు కు చెందిన పొందర కవిత పాత్రో కు 60 వేలు రూపాయలు,దుమ్ము ఏకాంబరం కు 60,752 రూపాయలు,అనురాధ పాణిగ్రాహి కు46,084 రూపాయలు,కంచరాన కిరణ్ కుమార్ కు 56,441 రూపాయలు మొత్తం రూ. 2,23,277/- (రెండు లక్షల ఇరవై మూడు వేల రెండు వందల డబ్బై ఏడు రూపాయలు) ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన సి.ఎమ్.ఆర్.ఎఫ్. చెక్కులను బాధితులకు పలాస ఎమ్మెల్యే పార్టీ కార్యాలయం నందు శాసనసభ్యులు గౌతు శిరీష చేతుల మీదుగా చెక్కులను పంపిణీ చేసారు.కార్యక్రమంలో పలాస ఏఎంసీ చైర్మన్ మల్లా శ్రీనివాసరావు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## 28 మందికి కంటి ఆపరేషన్లకు ఎంపిక



**సంతబొమ్మాళి, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్:** మండలంలోని బోరుభద్రలో సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో విజయనగరం పుష్పగిరి కంటి ఆసుపత్రి ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు ఈ వైద్య శిబిరంలో 120 మంది రోగులకు పరీక్షలు నిర్వహించి 28 మందిని కంటి ఆపరేషనుల కోసం ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ లక్ష్మణ్ వైద్యాధికారి డాక్టర్ పూజిత సత్య సాయి సమితి కన్వీనర్ గుడ్ల నాగభూషణరావు, బుసకల సీతారాం ధర్మవరపు అప్పారావు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీలో భారీ చేరికలు

**- అభివృద్ధి, సంక్షేమం చూసే స్వచ్ఛందంగా చేరిక**

**- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు**



**కోటబొమ్మాళి, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం కోటపాడు, వడ్డితాండ్ర పంచాయతీలకు చెందిన నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆదివారం నిమ్మాడలోని క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమక్షంలో వీరంతా పార్టీలో చేరారు.ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు కొత్తగా చేరిన వారికి పసుపు కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతున్నాయని, అందుకే వివిధ గ్రామాల నుంచి ప్రజలు స్వచ్ఛందంగా తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు. సమిష్టి కృషితోనే గ్రామాభివృద్ధి సాధ్యమని, మంత్రిగా తనవంతు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు, కోటపాడు పంచాయతీ మాజీ సర్పంచి అప్పల రాజు, రెడ్డి అప్పన్న, తదితరులు ఆధ్వర్యంలో జరిగిన ఈ చేరిక కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సత్యవరం ఉన్నత పాఠశాలలో యాక్టిజన్ క్లబ్




**నరసన్నపేట, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం సత్యవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం యాక్టిజన్ క్లబ్ ను సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు కింజరాపు లక్ష్మణరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఎస్. ఎస్. ఎ అధికారుల ఆదేశానుసారముగా యాక్టిజన్ క్లబ్ ఏర్పాటు చేసి మాక్ పోలింగ్ ను ఆరు, ఏడు, ఎనిమిదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించారు. ప్రెసిడెంట మరియు వైస్ ప్రెసిడెంట్లను ఆయా ఆయా తరగతుల నుండి ఓటు హక్కు ద్వారా ఎన్నికల ప్రక్రియ నిర్వహించి ఎన్నుకున్నారు. విద్యార్థులచే నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయు రాలు ఒకలా రత్నమాల,సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు లక్ష్మణరావు, ఉపాధ్యాయులు లీలారాణి, కేశవరావు, సుభాషిని, లక్ష్మీ, భవాని, అప్పన్న, తిరుమల, పిడి జ్యోతిరాణి పాల్గొన్నారు.

## నియోజకవర్గస్థాయి గణిత ప్రతిభా పరీక్ష...




**నరసన్నపేట, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్:** నరసన్నపేట (బోర్డు) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సిక్కోలు గణిత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయి గణిత ప్రతిభా పరీక్షను ఆదివారం నిర్వహించారు. సారవకోట, జలుమూరు, నరసన్నపేట, పోలాకి మండలాల నుండి మండల స్థాయిలో ఎంపికైన 84 మంది 8, 9,10 తరగతుల విద్యార్థినీ విద్యార్థులు నియోజకవర్గస్థాయి గణిత ప్రతిభా పరీక్షలో పాల్గొన్నారు . మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన 84 మంది విద్యార్థిని, విద్యార్థులకు జడ్పీహెచ్ఎస్ సత్యవరం ప్రధానోపాధ్యాయురా లు ఒకలారత్నమాల బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని గణిత ఉపాధ్యాయులు, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



**మెలియాపుట్టి, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి మండలం కోసమాల గ్రామంలో తెలుగుదేశం నాయకులు అంకడాల లోకనాదం, వసుంధర గ్రామములో గేదెల వనజాక్షి ఇటీవల మరణించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు వారి కుటుంబ సభ్యులను ఆదివారం పరామర్శించారు. అనంతరం వారి చిత్రపటాలకు ఎమ్మెల్యే ఎంజిఆర్ పూలమాల వేసి నివాళులర్పించారు. తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రభుత్వం తరపున అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఆయన తో పాటు పిఏసిఎస్ అధ్యక్షులు సలాన మోహనరావు, మండల టిడిపి అధ్యక్షుడు సంబాల వెంకటరావు, బిజెపి నాయకులు సలాన శరత్ కుమార్, ఎస్ వెంకటరావు, వీర్రాజు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఎన్ఈఆర్‌ని మర్యాదపూరకంగా కలిసిన రాష్ట్ర బిజెపి జనరల్ సెక్రెటరీ



**రణస్థలం, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్:** ఎచ్చెర్ల నియోజకవర్గం శాసనసభ్యులు నడుకుదుటి ఈశ్వరరావుని మర్యాదపూరకంగా బీజేపీ జనరల్ సెక్రెటరీ మట్టా ప్రసాద్ కలిశారు. ఆయన వెంట పైడి వేణుగోపాల్ , సిరిపురం రాజేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## పురుషోత్తపురంలో అయ్యప్ప దీక్ష ఇరుముడులు



**సరుబుజ్జిలి, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్:** సరుబుజ్జిలి మండలం పురుషోత్తపురం గ్రామంలో శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప దీక్షను స్వీకరించిన స్వాములు ఆదివారం భక్తిశ్రద్ధలతో ఇరుముడి పూజలను నిర్వహించారు. అయ్యప్ప దీక్షను తీసుకున్న స్వాములంతా కలిసి కార్తీక మాసం నుండి నేటి వరకు 41 రోజుల దీక్ష పూర్తి కావడంతో స్వామియే శరణం అయ్యప్ప అంటూ ఇరుముడి పూజలను జరిపించారు. కన్నె స్వాములు, గురుస్వాములు అంతా కలిసి అయ్యప్ప స్వామికి అభిషేకాలు పూర్తిచేసి దీక్ష ముగియడంతో టెంకాయల్లో నెయ్యి వేసి, ఇరుముడి సామాగ్రితో ఇరుముడులను కట్టుకొని శబరిమలకు పయనమయ్యారు. దీంతో గ్రామం అంతా అయ్యప్ప స్వామి నామస్మరణంతో మారుమరోగింది. ఈ కార్యక్రమంలో గురుస్వాములు మొదలవలస మల్లేశ్వరరావు స్వామి, పైడి లక్ష్మీనారాయణ స్వామి, కిల్లి రాజారావు స్వామి, పైడి అప్పలనాయుడు స్వామి, పైడి రామకృష్ణస్వామి, దుంపల గోపి స్వామి, కొత్తకోట శివ స్వామి, సువ్వారి యుగంధర్ స్వామిలు, ఆరవెల్లి భాస్కర శర్మ, కిల్లి లక్ష్మణరావు, సనపల నరసింగరావు, పైడి పోలి పైడి పోలినాయుడు, సీపాన రమణ, సీపాన నాగం, మొదలవలస ఆంజనేయులు, పొన్నాడ రాము, గొందు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డైరీ – పలాస



**పలాస, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్:** పలాస శాసనసభ్యులు గౌతు శిరీష సోమవారం కార్యక్రమాల వివరాలు.ఉదయం 9.30 గంటలకు పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ 20వ వార్డ్ శివాజీ నగర్ సాయి బాబా మందిరం పక్క వీధిలో రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు.ఉదయం 10.30 గంటలకు పలాస మండలం బ్రాహ్మణతర్ల లో జిల్లా ఉన్నత పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు భవనాలకి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు.ఉదయం 11.30 గంటలకు మందస మండలం హరిపురం గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ లో లైబ్రరీ బిల్డింగ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు.ఉదయం 12.00 గంటలకు మందస మండలం ఎంపిడిఓ కార్యాలయంలో గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొంటారు.

# ఎమ్ఎస్ఎస్ యూత్ రాష్ట్ర అధ్యక్షులుగా వాసుపల్లి శివ




**నక్కపల్లి, డీసంబర్ 14, మేజర్‌న్యూస్:** మత్స్యకార సంక్షేమ సమితి రాష్ట్ర శిక్షణ తరగతులు రెండు రోజులుగా పశ్చిమగోదావరి జిల్లా భీమవరం లో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీలోకి యువ విభాగం లో ఎమ్ఎస్ఎస్ రా ష్ట్ర యూత్ అధ్యక్షులుగా వాసుపల్లి శివకు ఏపీ రాష్ట్ర అధ్యక్షులు ఉమ్మిడి మహేష్ కొలంగారి పోలయ్య ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ఈఈ సందర్భ%శీ%గా శివ మాట్లాడుతు ప్రస్తుత సమాజంలో ముఖ్యంగా మత్స్యకార గ్రామాల్లో యువత అనేక రకాల చెడు వ్యసనాలకు దగ్గరవుతున్న తరుణంలో వారిలో మార్పు తీసుకువచ్చి ఎమ్ఎస్ఎస్ నిర్వహించే కార్యక్రమాల ద్వారా వారిలో దేశభక్తిని దైవభక్తిని నింపి తద్వారా సమాజానకి ఉపయోగపడే మంచి వ్యక్తులుగా తయారు చేసేందుకు మత్స్యకార సంక్షేమ సమితిలో నా పై ఉంచిన భాధ్యతను నమ్మకం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో, పేర్ల వెంకటేష్ కదిరి పోలరాజు, కురుందాస్ మల్లయ్య, వాసుపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు. అలెర్ట్ 24 స్మార్ట్ లైఫ్ జాకెట్ మత్స్యకారులకు ఒక వరం

# జనసేన పార్టీ ఇంచార్జ్ రాంకీ



**అనకాపల్లి ప్రతినిధి, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్:** భారతదేశం సముద్ర తీరం సుమారు 7516 కిలోమీటర్ల విస్తరించి, సుమారు 40 లక్షల మంది మత్స్యకారులు సముద్రంపై చేపల వేటకు వెళుతూ వారి యొక్క కుటుంబాలతో జీవనాధారం సాగిస్తున్నారు. ఇలాంటి జీవనోపాధి లో భాగంగా ఎంతోమంది మత్స్యకారులు సముద్ర అలలకు గత 14 సంవత్సరాలుగా 4,000 మంది మత్స్యకారులు మృత్య వాత పడ్డారని, దానికి కారణం సరైన లైఫ్ జాకెట్ లేకపోవడం అని గమనించి, దానికి ప్రత్యామ్నాయంగా వినూత్న పద్ధతిలో టెక్నాలజీ సాయంతో సరైన సమయంలో సహాయం చేయడానికి అత్యంత ప్రతికూల సముద్ర పరిస్థితుల్లో కూడా ప్రాణాలను కాపాడుకోవడానికి రూపొందించిన ఒక సంచలనాత్మక ఉత్పత్తి మరియు లోతైన సముద్రంలో భారతదేశంలో మొట్టమొదటిసారిగా మీ కచ్చితంగా స్థానాన్ని ట్రాక్ చేస్తూ 20 రోజుల బ్యాటరీతో పనిచేయగల జిపిఎస్ ను అనుసంధానం చేస్తూ అలెర్ట్ 24 స్మార్ట్ లైఫ్ జాకెట్ ను అభివృద్ధి చేసిన అలెర్ట్ 24 వ్యవస్థాపకులు మన విశాఖ ప్రాంతానికి చెందిన దాడి తేజని అనకాపల్లి జనసేన పార్టీ ఆఫీసులో అనకాపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ భీమరశెట్టి రామ్కీ గౌరవించి, సత్కరించి, అభినందనలు తెలిపి, ఇటువంటి లైఫ్ సేవింగ్ జాకెట్ మత్స్యకారులకు, మన దేశ సైనికులకు, టూరిస్టులకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని, తద్వారా ఎంతోమంది ప్రాణాలు కాపాడొచ్చు అని, అంతేకాకుండా విశాఖపట్నం ప్రాంత వాసిగా మరియు ఈ ప్రాంతానికి పేరు ప్రతిష్టలు తెచ్చే విధంగా ఉన్నందున ఈ విశాఖ ప్రాంతానికి, మాకు ఎంతో గర్వంగా ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రాముల వారి ఆలయానికి విరాళం



**మునగపాక, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్:** మండలంలోని మూలపేట గ్రామంలో ప్రసిద్ధి చెందిన శ్రీ కోదండ సీతారాముల వారి గుడికి ఫైంటింగ్ నిమిత్తం కాంట్రిగా సాంబమూర్తి, జగదీశ్వరి దంపతుల కుమారుడు కాండ్రేగుల గాంధీ, రత్నం దంపతులు 25,000/ రూపాయలు ఆదివారం ఆలయ కమిటీ మెంబర్లకు అందజేశారు, ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు కాండ్రేగుల గాంధీ మాట్లాడుతూ ప్రజలందరూ ఆధ్యాత్మిక దైవచింతన కార్యక్రమాలలో ప్రజలు విధిగా పాల్గొనాలని, రేపు రాబోయే ధనర్మాస కార్యక్రమంలో సీతారాములవారిని భక్తిశ్రద్ధలతో కొలిచి స్వామివారి కృపా కటాక్షాలు ప్రజలందరికీ కలగాలని కోరారు, ఈ కార్యక్రమంలో కొయిలాడ శంకరరావు, ఎల్లపు నాయుడు, బీసెట్టి కేశవ, కోయిలాడ చిన్న అప్పలనాయుడు, ఎల్లపు నాగేశ్వరరావు, శరగడం ఉమా, బీశెట్టి నాగేంద్రబాబు, పీలా శ్రీనివాసరావు, బి శెట్టి ఉమా, ఆడారి చిరంజీవి రావు, బి సెట్టి నాగేంద్రబాబు, బి శెట్టి కేశవ అప్పారావు, అధిక సంఖ్యలో రైతులు ప్రజలు పాల్గొన్నారు

# ఏ.బి.ఎస్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



**పరవాడ, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్:** యువత మాదక ద్రవ్యాల జోలికి పోవద్దని వాటికి దూరంగా ఉండాలని అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అన్నారు. డ్రగ్స్ వ్యతిరేకంగా వెన్నెల పాలెం బండారు అప్పలనాయుడు కల్యాణ మండపంలో శనివారం పరవాడ పోలీస్ సబ్ డివిజన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన "మత్తు పదార్థాలు లేని రేపటి కోసం" అవగాహన, విద్యా ప్రదర్శనను ఎస్పీ తిలకించారు. 64 పాఠశాలలు, కళాశాలకు చెందిన సుమారు 500 మందికి పైగా విద్యార్థులు డ్రగ్స్ కు వ్యతిరేకంగా 150కి పైగా నమూనాలను ప్రదర్శించగా వాటిలో గొన్నవాని పాలెం ఏ.బి.ఎస్ స్కూల్ (నాలుగో స్థానం)లో నిలిచింది. ఎస్పీ తుహిన్ సిన్హా ఏ.బి.ఎస్ స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన నమూనాను అభినందించి నగదు బహుమతి మరియు ప్రశంసా పత్రం బహుకరించారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పి. ఎం.కొండయ్య, ప్రిన్సిపల్ పద్మజా దీపక్, డైరెక్టర్ దీపక్, మరియు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

# ఆత్మీయ విద్యార్థి సేన ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**అనకాపల్లి ప్రతినిధి, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్:** ఆత్మీయ విద్యార్థి సేన (రి.జి. 607/2020) ఆధ్వర్యంలో మామిడిపాలెం హైస్కూల్ పూర్వ విద్యార్థి లు ఎన్టీఆర్ ట్రస్ట్ వైజాగ్ వారిచే మెగా రక్తదాన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 50 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమం లో ఆత్మీయ గురువులు కొండలరావు, రమేష్, మరియు ప్రధాన కార్యదర్శి గొల్లవిల్లి శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్ తోటడా సింహాచలం, కార్యదర్శి పిల్లా సురేష్, కోశాధికారి వునుకూరి కృష్ణ, సేన ముఖ్యులు కోరువాడ వెంకటేశ్వరావు, పల్లా వెంకటేశ్వరరావు, భూపాలం మహేష్, యలమంచిలి నానాజీ, జంపా గణేష్, ఆళ్ల శ్రీను పాల్గున్నారు.

# ఎంవిఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన హైదరాబాద్ వ్యాపారవేత్తలు

**– వ్యాపార రంగం తో పాటు రాజకీయ రంగంలో కూడా అభివృద్ధి చెందాలని కోరిన వ్యాపారవేత్తలు**



**అనకాపల్లి ప్రతినిధి, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్:** కష్టాన్ని నమ్ముకొని ముందుకు వెళ్తే అనుకున్నది సాధిస్తారనేది ముత్యాల వెంకటేశ్వరావు ( ఎం వి ఆర్) ను చూసి నేర్చుకోవచ్చు అని హైదరాబాదీ వ్యాపారవేత్తలు పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం స్థానిక నరసింగ రావుపేట లో గల ఎం.వి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన కార్యాలయంలో, ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరావ (ఎంవిఆర్) ను మర్యాద పూర్వకంగా కలిశారు. దీనిలో భాగంగా వారు మాట్లాడుతూ, వ్యాపార రంగంలో అందరి అభిమానాలను పొందుతున్న ఎంవి ఆర్ అందరికీ ఆదర్శప్రాయుడన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ – ఉపాధి అవకాశాలకు దారి చూపిస్తున్న మహా వ్యక్తి అన్నారు. ఎదుటి వారి బాధలను, తన బాధగా భావించే హృదయం ఎంవీఆర్ ది అని సూచించారు. తమలాంటి ఎందరో వ్యాపారస్తులకు సహాయ సహకారాలు అందిస్తూ, చేదోడు వాదోడుగా ఉంటూ అభివృద్ధి చెందేందుకు సహకరిస్తున్నందుకు వారు ఎం వి ఆర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం, వారి చేతుల మీదగా ఎం.వి.ఆర్ కు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో ఎంవిఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర జనసేన పార్టీ ఎమ్మెల్యేలతో ముఖ్య సమావేశంలో పాల్గొన్న జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి

**: ఎమ్మెల్సీ నాగబాబు**



**అచ్చుతాపురం, డీసంబర్ 14, మేజర్‌న్యూస్:** ఎచ్చెర్ల నియోజకవర్గం, లావేరు వద్ద జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు తో ఉత్తరాంధ్ర ఎమ్మెల్యేలు ముఖ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ అభ్యున్నతికి మరియు ఇతర అంశాలకు సంబంధించిన విషయాలను చర్చించారు . అదేవిధంగా ఎమ్మెల్యేలు నుంచి పలు సూచనలు సలహాలను నాగబాబు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్, మరియు విశాఖ రూరల్ మరియు టౌన్ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



**మునగపాక, డిసెంబర్ 15 , మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక జిల్లా పరిషత్ హై స్కూల్లో చదువుకున్న హై స్కూల్ విద్యార్థులు 1987-1988 బ్యాచ్ పూర్వ విద్యార్థులు రాజమండ్రి దరి పాపికొండలు, ఈ కార్యక్రమం లో మొల్లేటి బోగేష్, ఎల్లపు సంజీవరావు, కాండ్రేగుల సంధ్య, సూరిశెట్టి సుధారాణి, అలాగే 1996 97 వాడ్రపల్లి శ్రీ పారిపెల్లమ్మ అమ్మవారి ఆలయంలో పిక్నిక్ ఘనంగా నిర్వహించారు, ఆడారి కాశి బాబు, తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణకు ఆదర్శం ఇంగ్లీష్ ఉపాధ్యాయులు




జలుమూరు, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్: మండలంలోని శ్రీముఖలింగం జడ్పీహెచ్ఎస్ లో ఇంగ్లీష్ అసిస్టెంట్గా పనిచేస్తున్న ఎంకే దాస్ మాస్టారు క్రమశిక్షణకు ఆదర్శంగా ఉంటారని అక్కడ చదివిన విద్యార్థులు, అక్కడ పనిచేసిన ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అమలు చేస్తున్న పదవ తరగతి విద్యార్థులకు 100 అక్షన్ ప్లాన్ లో కూడా పిల్లలను చదివించడంలోఎటువంటి రాజీ లేకుండా ఉదయం నుండి సాయంత్రం వరకు కనీసం కుర్చీలో కూడా కూర్చోకుండా పనిచేస్తున్న పట్టుదల అతనిలో ఉన్నదనిపించుకుంటున్నారు. సొంత ఊరు శ్రీముఖలింగం, సొంత స్కూలుపై ఉన్న మమకారం పదవి విరమణకు దగ్గరలో ఉన్న కూడా 10వ తరగతి విద్యార్థులకు ఇంగ్లీష్ సబ్జెక్టు పట్ల మంచి ప్రావీణ్యతను కలిగించడానికి కృషి చేస్తున్నారు. అతను అంటే పిల్లలకు భయము గౌరవం ఉన్నదని పలువురు అంటున్నారు. అదే స్కూలుకి అతను కొన్నాళ్లు ఎఫ్ఏసి ప్రధానోపాధ్యాయులుగా కూడా పనిచేసి మంచి పేరు తెచ్చుకున్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులు అన్నారు. ఉద్యోగ ధర్మం లో సమయపాలన పాటించడం ప్రధానముగా అతని విధి.

## రోడ్డు మధ్యలో గొయ్యి.. చూసి వెళ్ళండోయ్..



నరసన్నపేట, డిసెంబర్ 15, మేజర్‌న్యూస్: నరసన్నపేట నుండి పోలాకి వెళ్లే ప్రధాన రహదారి ఎస్ ఎల్ వి డి కళ్యాణ మండపానికి కొద్ది దూరంలో రోడ్డు మధ్యలో పెద్ద గొయ్యి ఏర్పడింది. దీంతో వాహనాలకు భారీ ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. రాత్రి సమయాల్లో ప్రయాణం చేసేవారు గమనించక పోవడంతో పలు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. స్థానికులు చిన్న కర్ర ఏర్పాటు చేసి పాలితిన్ కవర్లు వేలాడదీశారు. రహదారి కింద నుండి వేసిన పైప్లైన్ వల్ల ఈ రంధ్రం ఏర్పడిందని స్థానికులు తెలియజేశారు. వెంటనే అధికారుల స్పందించి చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఎడతెగని జ్ఞాపకాల్లో పుస్తకాన్ని ఆవిష్కరించిన మాజీ ఎంపీ సత్యవతి



అనకాపల్లి, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్: స్థానిక ఆర్టీసి కాంప్లెక్సు వద్దగల శ్రీ వివేకానంద హాల్లో 'ఎడతెగని జ్ఞాపకాల్లో' అనే పుస్తకాన్ని మాజీ ఎంపీ బీవీ సత్యవతి ఆదివారం ఆవిష్కరించారు. కొరాడ అప్పలరాజు రాసినటువంటి ఎడతెగని జ్ఞాపకాల్లో అనే పుస్తకం ఆవిష్కరణకు పట్టణంలో ప్రముఖులు హాజరై అభినందనలు తెలిపారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ విష్ణుమూర్తి, డాక్టర్ మెరుగుమిల్లి వెంకటేశ్వరరావు, అనకాపల్లి ఎంఈఓ కోటేశ్వర రావు, పృధ్విరాజ్, మువ్వల రాంబాబు, పుర ప్రముఖులు, అధిక సంఖ్యలో సాహితీ అభిమానులు హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## అఖిల భారత మహా సభలను జయప్రదం చేయాలి



పలాస, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్: డిసెంబర్ 31 నుండి 2026 జనవరి 4 వరకు విశాఖపట్నం లో జరుగు సీఐటీయూ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి యన్.గణపతి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆదివారం మహాసభల పోస్టర్ ను స్కూల్ స్వీపర్స్ ఆధ్వర్యంలో ఆవిష్కరణ చేశారు.కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలు పై చర్చించి పోరాటాలు రూపకల్పన జరుగుతుందని అన్నారు.ఈ మహాసభల సందర్భంగా జనవరి 4 న కార్మిక మహా ప్రదర్శన, బహిరంగ సభ జరుగుతుందని వాటిని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్కూల్ స్వీపర్స్ యూనియన్ నాయకులు బి స్వాతి, శకుంతల, టి సుశీల, యం స్వాతి, భగవతమ్మ, భారతి, తదితరులు పాల్గొన్నారు

## సభను విజయవంతం చేయండి



శ్రీకాకుళం, డిసెంబర్ 15, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం పట్టణంలో టౌన్ హాల్ నందు ప్రభుత్వ వైద్య కళాశాలలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు కోటి సంతకాల సేకరణ లో భాగంగా శ్రీకాకుళం జిల్లా అంతట ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా సేకరించిన పత్రాలను టౌన్ హాల్ నుండి పార్టీ కేంద్ర కార్యాలయం (తాడేపల్లి) పంపించే కార్యక్రమంలో మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు పాల్గొంటారు. కావున వైఎస్ఆర్సీపీ అనుబంధ విభాగాలు అధ్యక్షులు జడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచ్ లు, ఎంపిటిసి లు, వైఎస్ఆర్సీపీ కార్యకర్తలు, మహిళలు, యువకులు, సోషల్ మీడియా కార్యకర్తలు, అభిమానులు, అందరూ పాల్గొనవలసిందిగా నియోజకవర్గ యువ నాయకులు ధర్మాన రామ్మోహన్ నాయుడు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## ఎలమంచిలి ఆర్ డబ్ల్యు ఎస్, ఏ ఈ ఎక్కడ



ఎలమంచిలి, డిసెంబర్ 15, మేజర్‌న్యూస్: ఎలమంచిలి ఆర్ డబ్ల్యు ఎస్ ఏ ఈ ఆఫీసు పనివేళ్లలో కనబడకుండా ఉంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు, కూటమి ప్రభుత్వం ప్రజలకు మంచినీరికి ఇబ్బందులు లేకుండా ఉండాలని ఆదేశాలిస్తే, సిపిడబ్ల్యుఎస్ పథకం ద్వారా పైప్ లైన్ ద్వారా తాగునీరుకి సమస్యలు లేకుండా చూడాలన్నదే ప్రభుత్వ ధ్యేయం, గ్రామాలలో మంచినీరు సమస్యపై, పైపులు లీకేజీలపై సమస్యలు విన్నవించుకుందామంటే ఆర్డబ్ల్యుఎస్ ఏఈ ఆఫీసులో ఎప్పుడు వచ్చినా అందుబాటులో ఉండడం లేదని, ఆఫీసుకి ఆర్డబ్ల్యూసీ ఏ ఈ ఎప్పుడు వస్తున్నాడో, ఎప్పుడు వెళ్తున్నాడో తెలియని అయోమయ పరిస్థితుల్లో ప్రజలు ఉన్నారని విమర్శిస్తున్నారు, లక్షలు జీతాలు తీసుకున్న పనిచేయాలన్న, జ్ఞానం లేకుండా, సమస్యలు చెప్పుకునే ప్రజలకు, బిల్లులు చేయించుకునే కాంట్రాక్టర్లకు ఏఈ అందుబాటులో ఉండకపోవడం పై అటు ఉన్నతాధికారులకి, స్థానిక ఎమ్మెల్యేకి, ఫిర్యాదు చేస్తామని తెలిపారు,

## నిర్ణీత కాలవ్యవధిలో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

- పంచాయతీ రాజ్ అధికారులను ఆదేశించిన మంత్రి అచ్చెన్నాయుడు



కోటబొమ్మాళి, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి నిర్ణీత కాలవ్యవధిలో పనులు పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పంచాయతీ రాజ్ అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు విడుదల చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకుంటూ పనులు పూర్తి చేయాలని సూచించారు. ఫిర్యాదుల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని మంత్రి స్పష్టం చేశారు. ఆదివారం నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి అధికారులకు పలు సూచనలు జారీ చేస్తూ, ప్రజల నుంచి వచ్చిన అర్జీలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని ఆదేశించారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు. వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు తాగునీరు, రహదారులు, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పూర్వ స్నేహం.. నూతన ఉత్సాహం

- చదువుకున్న బడికి సాయం అందించిన పూర్వ విద్యార్థులు
- లక్ష విలువచేసే సామాగ్రి అందజేత




దేవరాపల్లి, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్: మూడు దశాబ్దాల క్రితం ఒకే బడిలో చదువుకున్న పూర్వ విద్యార్థులంతా 'పాత స్నేహం.. కొత్త ఉత్సాహం' పంచుకుంటూ ఆదివారం మరోసారి ఆత్మీయంగా కలుసుకున్నారు. దేవరాపల్లి మండలం తెనుగుపూడిలోని డా. బి. ఆర్. అంబేద్కర్ బాలుర గురుకుల పాఠశాలలో 1994-95 సంవత్సరంలో పదో తరగతి విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులంతా రైవాడ జలాశయం వద్ద ఆత్మీయంగా కలుసుకున్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన స్నేహితులందరూ ఒకరినొకరు యోగక్షేమాలను తెలుసుకుని, చిన్ననాటి మధుర స్మృతులను నెమరువేసుకున్నారు. నాటి బాల్యాన్ని గుర్తుచేసుకుంటూ, ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపారు. మధ్యాహ్నం సహపంక్తి భోజనాలు చేసి, ఆటపాటలతో ఆనందంగా గడిపారు. ఈ కలయిక కేవలం వ్యక్తిగత యోగక్షేమాలకే పరిమితం కాకుండా, తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురుకులం పట్ల తమ బాధ్యతను చాటుకుంది. ?ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తీసుకున్న నిర్ణయం అందరినీ ఆకట్టుకుంది. తాము చదువుకున్న తెనుగుపూడి గురుకుల పాఠశాలకు లక్ష రూపాయలు విలువ చేసే నిత్యావసర సామాగ్రిని అందజేశారు. పాఠశాలకు ఉపయోగపడే వంట పాత్రలు, క్రీడా మైదాన పరికరాలు, ప్రవేశ పరీక్షల పుస్తకాలు, పరీక్షా సామాగ్రి, తినుబండారాలు వంటి సామాగ్రిని సమకూర్చారు. ఈ కార్యక్రమాన్ని పూర్వ విద్యార్థి సీఐ సింగపల్లి శ్రీనివాసరావు దగ్గరుండి పర్యవేక్షించారు. మండ శ్రీనివాసరావు, రెడ్డి కృష్ణ, ప్రకాష్, ఎస్. వెంకటరమణ, కె. నాగ అప్పారావు, పి. మధుసూదనరావు, దొండ వెంకటరావు తదితరులు ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్నారు. పూర్వపు ప్రిన్సిపాల్ ఎస్. నారాయణరావుతో పాటు, ప్రస్తుత ప్రిన్సిపాల్ విక్టర్ పాల్,పీడీ ఉమామహేశ్వరరావు, పిఈటి తరుణేశ్వరరావు లు పూర్వ విద్యార్థుల చొరవను అభినందించారు. విద్యార్థులు తమ పాఠశాల పట్ల చూపిన ప్రేమ, నిబద్ధత ఇతరులకు ఆదర్శప్రాయమని వారు కొనియాడారు.

# వంద రోజులు కష్టపడితే భవిష్యత్తు మీదే



**రావికమతం, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్:** వందరోజుల కష్టపడితే భవిష్యత్తు బంగారు బాట అని కొత్తకోట హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రాజ్ కుమార్ సూచించారు. కొత్తకోట హైస్కూల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల ఇళ్లకు శనివారం ప్రధానోపాధ్యాయులు వెళ్లారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ పాఠశాల వేళలో శ్రద్ధ తీసుకుంటున్నామని తెలిపారు. ఇళ్లకు వచ్చిన విద్యార్థుల చదువుపై తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. టీవీలు, మొబైల్ ఫోన్లు, ఆటలపై విద్యార్థులకు దృష్టి మరలకుండా జాగ్రత్త తీసుకోవాలని కోరారు. సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో మేధావి వర్గం రూపొందించిన పదవ తరగతి 100 రోజుల యాక్షన్ ప్లాన్ పై విద్యార్థులు పట్టు సాధించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

# కేబీ రోడ్డు లో నిత్యం ప్రమాదాలు

**బుచ్చయ్యపేట, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్:** మండలంలో గల ప్రధాన రహదారి కశింకోట బంగారు మెట్ట రోడ్డు, ఈ రోడ్లో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ ప్రమాదాలలో ఎక్కువ గా కరెంటు స్తంభాలకు వాహనాలు ఢీ కొడుతున్నాయి. ఆదివారం తెల్లవారుజామున బుచ్చయ్యపేట సమీపంలో పాల ట్యాంకర్ లారీ రోడ్డుకు ఆనుకొని ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ కు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదాన్ని గమనించిన స్థానికులు ఆయన్ని



ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అలాగే కొద్ది రోజుల క్రితం నీలకంఠాపురం గ్రామంలో విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టిన కారు. గతంలో సింగిల్ రోడ్డు ను డబల్ రోడ్డు గా చేయడంతో రోడ్డుకు ఇరువైపులా ఉన్న స్తంభాలు కాస్త రోడ్డుకు ఆనుకుని ఉండడంతో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి. సంబంధించిన విద్యుత్ అధికారులు స్పందించి ఈ కరెంటు స్తంభాలను రోడ్డుకు రెండు మూడు అడుగుల దూరంలో కి మారిస్తే బాగుంటాయని స్థానిక ప్రజలు అభిప్రాయపడుతున్నారు. అలాగే ఈ రోడ్డు మార్గం లో మైనింగ్ కు సంబంధించిన లారీలు అతివేగంగా వెళ్తున్నాయి. వీటి వేగాన్ని అరికట్టాలని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. గతంలో నీలకంఠాపురం గ్రామంలో మలుపు తిరిగే సమయంలో అదుపుతప్పి భారీ బోల్తా పడింది. ఆ సమయంలో ఆ ప్రదేశంలో ఎవరు లేకపోవడంతో పెద్ద ప్రమాదమే తప్పింది. ఈ సమస్యకు స్థానిక ప్రజాప్రతినిధులు మరియు అధికారులు స్పందించి పరిష్కారానికి కృషి చేస్తారని ప్రజలు ఆశిస్తున్నారు.

## ఏఎంఎఫ్ఐ, ఐఐఎం విశాఖపట్నం ఆధ్వర్యంలో కళాశాల లెక్చరర్ల కోసం శిక్షణ సమావేశం



**విశాఖపట్నం, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్:** అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా (ఏఎంఎఫ్ఐ) ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ విశాఖపట్నం ( ఐఐఎంవీ) సహకారంతో ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అడాప్షన్ ప్రోగ్రామ్ కింద ఆంధ్రప్రదేశ్ అంతటా ఉన్న కాలేజీ లెక్చరర్ల కోసం మొదటి లీనమయ్యే శిక్షణా సమావేశాన్ని ప్రారంభించింది. ఐఐఎం విశాఖపట్నం క్యాంపస్‌లో నిర్వహించబడిన ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణాత్మక, విద్యాపరంగా గ్రౌన్డేడ్ ఆర్థిక అక్షరాస్యతను విస్తరించడంలో ఒక ముఖ్యమైన ముందడుగును సూచిస్తుంది.

# కశింకోటలో గ్రీన్ హార్ట్ ఫుల్నెస్ రన్

**- ఫ్రీ రన్ ప్రారంభించిన సీఐ స్వామినాయుడు.**




**కశింకోట, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీ రామచంద్ర ధ్యాన మందిరం ఆధ్వర్యంలో గ్రీన్ హార్ట్ ఫుల్నెస్ రన్ కార్యక్రమం కసింకోట ఎన్ హెచ్-16 అయ్యప్ప స్వామి గుడి నుంచి మొదలై 1.5 కిలోమీటర్ రన్ సంపతిపురం ధ్యాన కేంద్రం వరకు ఆదివారం నిర్వహించారు. కశింకోట సర్కిల్ ఇన్స్పెక్టర్ అల్లు స్వామి నాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ యువతకు డ్రగ్స్ వద్దు, పర్యావరణ పరిరక్షణకు చెట్లు పెంచాలి, ప్రతి ఇంటి వాతావరణాన్ని పచ్చదనంతో నింపాలని పిలుపునిచ్చారు. అలాగే హార్ట్ ఫుల్ నెస్ ధ్యానాన్ని అందరూ అలవాటు చేసుకుని మానసిక శాంతి సామరస్య జీవన విధానాన్ని సొంతం చేసుకోవాలని, సమాజంలో జరుగుతున్న అనేక మోసాలను నుండి జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా నెల్లి గురుదేవ్ , లక్ష్మణయ్య, మురళీమోహన్, కేవిన్ కే రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, పిల్లలు, పుర ప్రజలు సుమారు 500 మందికిపైగా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారని నిర్వాహకులు తెలిపారు.

# తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్ యశస్వినిని కలిసిన జనసేన నేత

**: దాసరి అచ్యుత రావులి**



**విమాదుగుల, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్:** రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్ మరియు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్విని. ని మాడుగుల మండల జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, మాడుగుల తూర్పు కాపు కార్పొరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసరి అచ్యుతరావు. ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. అనకాపల్లి జిల్లా చోడవరం పట్టణంలో జరిగిన తూర్పు కాపు ఆత్మీయ సమావేశానికి విచ్చేసిన యసస్విని ని అచ్యుతరావు మర్యాద పూర్వకంగా కలిసి మండలంలో నెలకొన్న పలు సామాజిక వర్గం యొక్క సమస్యలను. ముఖ్యంగా తూర్పుకాపులు ఇంకా కొన్ని మండలం లో బీసి డి ధృవ పత్రాలు మంజూరు చేయడం లేదని ఆమె దృష్టికి తీసుకు వెళ్లారు. కావున ఈ సమస్య పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమం లొ చోడవరం జనసేన పార్టీ సీనియర్ నాయకులు జెర్రి పోతుల నానాజీ ,గుమ్మల నానాజీ పాల్గొన్నారు.

# లక్ష ప్రదక్షణను జయప్రదం చేయండి

**- జగన్నాథ స్వామి ఆలయ చైర్మన్ బుజ్జి**



**అనకాపల్లి, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్:** స్థానిక గవరపాలెం జగన్నాథ స్వామి ఆలయంలో ధనుర్మాసం నెల రోజులు జరిగే లక్ష ప్రదక్షణను జయ ప్రదం చేయాలని ఆలయ చైర్మన్ దాడి బుజ్జి కోరారు. ఆదివారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ధనుర్మాసం సందర్భంగా ఈనెల 16 నుండి జనవరి 16 వరకు ఈ లక్ష ప్రదక్షణ ఆలయ ప్రాంగణం చుట్టూ జరుగుతుందని ఆయన తెలియజేశారు. మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ భీమరశెట్టి రామకృష్ణ (రాము) సూచనల మేరకు మొట్టమొదటిసారిగా ఈ కార్యక్రమానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు. రెండు వందల ఇరవై సంవత్సరాల చరిత్ర కలిగిన ఆలయంలో జరిగే లక్ష ప్రదక్షణలో భక్తులు స్థానికులు పాల్గొని స్వామి వారి ఆశీస్సులు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ప్రతిరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు ఈ లక్ష ప్రదక్షణ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గవర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ విల్లూరి హరికృష్ణ, ఆలయ ధర్మకర్తలు బుద్ద ఆదిలక్ష్మి, యల్లబిల్లి ధనలక్ష్మి, కాంగ్రెస్ మహాలక్ష్మి, పేకేటి తులసి, బూగతా కోటేశ్వరరావు, ఎండపల్లి చంద్రశేఖర్, మంగళపల్లి సుబ్రహ్మణ్యం, బొడ్డేడ చలపతిరావు, ఆలయ అర్చకులు బంకుపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ డివిజన్ మార్చవద్దని మునగపాక లో రాస్తారోకో




**మునగపాక, డిసెంబర్ 15, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక మండలాన్ని అనకాపల్లి రెవెన్యూ డివిజన్ లోనే ఆదివారం నాడు నాగులపల్లి, అరబుపాలెం, కాకరపల్లి, రాజుపేట, ఒంపోలు పేట,పంచాయతీల ప్రజలు రిలే నిరాహార దీక్షలో కూర్చున్నారు, వీరిని పార్లమెంట్ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్, అనకాపల్లి వైసీపీ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ , వీరందరికీ పూలదండలు వేసి, స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పిస్తూ, రిలే నిరాహార దీక్షలో కూర్చున్నారు, ఈ సందర్భంగా బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ,ప్రజల అభిప్రాయం, ప్రజా సేకరణ,గ్రామసభలో పంచాయతీ తీర్మానంలేకుండానే మునగపాక మండలాన్ని నక్కపల్లి రెవెన్యూ డివిజన్లో చేర్చడం అన్యాయమని, కూటమి ప్రభుత్వం పునరాలోచనా చేసి ఈ చర్యను విరమించుకోవాలని బొడ్డేడప్రసాద్అన్నారు, ఈ కార్యక్రమంలోజడ్పిటిసి పెంటకోట స్వామి సత్యనారాయణ, మండల కన్వీనర్ ఆడారి గణపతి అచ్చియ్య నాయుడు, సర్పంచులు దిమ్మల అప్పారావు, బి శెట్టి గంగఅ ప్పలనాయుడు, ఆడారి త్రిమూర్తులు , కాంగ్రెస్ నూకరాజు,సుందరపు తాతాజీ, బొడ్డేడ శ్రీనివాసరావు, మాజీ వైస్ ఎంపీపీ దొడ్డి వరాహ, పాల సంఘం అధ్యక్షులు దొడ్డి బుజ్జి,ఎంపీటీసీలు మొల్లేటి నారాయణరావు, మద్దాల వీరు నాయుడు, బొడ్డేడ బుజ్జి,ఇల్లా నాగేశ్వరరావు, మల్ల కాశి సురేష్,పెతకం శెట్టి రామ జోగినాయుడు, మల్ల సంజీవరావు,పిట్ల చిన్న మంగారెడ్డి,మల్ల కనుము నాయుడు,కాంగ్రెస్ ప్రకాష్, బొడ్డేడ బుజ్జి( నాగులపల్లి), మల్ల బాపు నాయుడు, దొడ్డి నాగమోహన్, బీశెట్టి కోటేశ్వరరావు, అనంతరం సాయంత్రం నాలుగు గంటలకు మెయిన్ రోడ్డుపై మానవహారంగా ఏర్పడి మునగపాక మండలాన్ని నక్కపల్లి రెవెన్యూ డివిజన్లో మార్చవద్దని నినాదాలు చేశారు.

## వడ్డాది లో కార్యకర్తలతో కలిసి అఖండ-2 సినిమా వీక్షించిన ఎమ్మెల్యే రాజు



**బుచ్చయ్యపేట, డిసెంబర్ 15, మేజర్‌న్యూస్:** మండలంలో వడ్డాది శ్రీ వెంకటేశ్వర మహల్లో ఆదివారం సాయంత్రం చోడవరం ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్ రాజు తన కార్యకర్తలతో కలిసి హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నటించిన అఖండ-2 ఫస్ట్ షో వీక్షించారు. ఆయన నిరంతరం ప్రజాసేవ, రాజకీయ కార్యకలాపాలతో తీరిక లేకుండా ఉండే ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్ రాజు సుదీర్ఘకాలం తర్వాత సినిమాకి వెళ్లారు. ఆయనతో పాటు బుచ్చయ్యపేట మండల కూటమి నేతలు ఈ సినిమా చూశారు. ఎమ్మెల్యే రాక సందర్భంగా థియేటర్ వద్ద సందడి నెలకొంది. పెద్ద సంఖ్యలో అభిమానులు, కూటమి నేతలు తరలివచ్చారు. సుమారుగా 16 సంవత్సరాల తర్వాత ఎమ్మెల్యే సినిమా చూసినట్లు టిడిపి నేతలు తెలిపారు. థియేటర్లో ఎమ్మెల్యే తన లక్కీ నెంబర్ 7 సీటులోనే కూర్చోవడం గమనార్హం. విశాఖ డైరీ డైరెక్టర్ సత్యనారాయణ, మాజీ ఎంపీపీ, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఎం.వి.వి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ తమరణ దాసు, స్థానిక కూటమి నేతలు శిరిగిరిశెట్టి శ్రీరామమూర్తి, దొండా సన్యాశిరావు, దొండా గిరిబాబు, ఎస్.రమేశ్, తదితరులు ఎమ్మెల్యేతో కలిసి సినిమా వీక్షించారు.

## మిరియాల సేవలు అజరామరం

**- ఘనంగా 86వ జయంతి వేడుకలు - పూలమాలలు వేసి నివాళులర్పించిన ప్రముఖులు - ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు**



**సిరిపురం, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్:** మహోన్నత వ్యక్తిగా.. ప్రజా సమస్యలు పరిష్కరించే ఉద్యమ నాయకుడిగా తనదైన రీతిలో చెరగని ముద్ర వేసుకున్న మిరియాల వెంకటరావు సమాజానికి అందించిన సేవలు అజరామరం అనీ శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు.. వంశీకృష్ణ శ్రీనివాస్ లు కొనియాడారు ..ఆదివారం. ఇక్కడ వి ఎం ఆర్ డి ఏ బాలల ప్రాంగణంలో మిరియాల వెంకటరావు 86వ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ మిరియాల వెంకటరావు ఉన్నతమైన ఆశయాలతో ప్రజా జీవితాన్ని కొనసాగించారన్నారు.. చివరి వరకు ఏదో ఒక కార్యక్రమం చేపట్టాలనే సంకల్పంతోనే మిరియాల ఫౌండేషన్ ఏర్పాటు చేసి ముందుకు సాగారన్నారు.. అనేక యూనియన్లకు ..సంఘాలకు ప్రాతినిధ్యం వహించి అందరికోసం పాటుపడేవారన్నారు. సమాజంతో పాటు కాపులకు ఎనలేని సేవలు అందించారన్నారు.. అలాగే ఎంతోమందికి మార్గదర్శకులుగా నిలిచారన్నారు.. సభలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు తమ్మిరెడ్డి శివశంకర్(ఏ పి ఎం ఎస్ ఇ చైర్మన్)..బొలిశెట్టి సత్యనారాయణ లు మాట్లాడుతూ కాపుల అభ్యున్నతికి మిరియాల వెంకటరావు ఎంతగానో తోడ్పాటు అందించారన్నారు.. తన వద్దకు వచ్చే వారి విషయంలో ప్రతి సందర్భంలోనూ అయిన దిశ నిర్దిష చేయడంతో పాటు సమాజానికి మన వంతు సహకారం అందించే ప్రయత్నం చేయాలని చెప్పేవారన్నారు.. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వీరు పిలుపునిచ్చారు . మిరియాల పౌండేషన్ ట్రస్ట్ సభ్యులు. కఠారి అప్పారావు మురళి కోట పోతల శ్రీనివాస్ 86 వ. జయంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు డిసిసిబి చైర్మన్ కోన తాతారావు భీమిలి టిడిపి నాయకులు గంటా రవితేజ.. మాజీ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ .కార్పొరేటర్లు ఉషశ్రీ. పివి సురేష్. డాక్ యార్డ్ సంఘము అధ్యక్షులు బత్తుల చిరంజీవి కార్యదర్శి విజనగిరి భాస్కరరావు. కాపు సంఘాల నాయకులు.. గుంటూరు నరసింహ మూర్తి.. తోట రాజీవ్..బి ఎన్ మూర్తి.... సేనాపతి వెంకటేశ్.. సుబ్బు విశ్వనాథ్ తో పాటు పెద్ద ఎత్తున పలు సంఘాల నాయకులు మిరియాల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

# నేడు ప్రజా దర్బార్

**- ఎంపీడీఓ ఆశాజ్యోతి**



**అనకాపల్లి, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్:** మండల ప్రజల సమస్యల పరిష్కారం కొరకు సోమవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు గుండాల జంక్షన్ వద్ద గల శంకరన్ మీటింగ్ హాల్లో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని అనకాపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి( ఎంపీడీఓ) ఆశా జ్యోతి తెలిపారు. అనకాపల్లి శాసనసభ్యులు, మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## బలవంతపు భూసేరణ ఆపాలి



**నక్కపల్లి, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్:** బలవంతపు భూసేరణ ఆపాలని వైయస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు రైతు లతో కలిసి ఆర్సెలార్ మిట్టల్, నిప్పాన్ స్టీల్ ప్లాంట్ టౌన్ షిప్ కు, రెండో విడత కు భూములు ఇచ్చే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఆదివారంనెల్లి పూడి గ్రామంలోరైతు లతో కలిసి గ్రామ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మినీ కొనసీమ గా పేరు గాంచిన ఈప్రాంతంలో ఇంతటి సారవంతమైన భూములు స్టీల్ ప్లాంట్ రెండో విడత కు, టౌన్ షిఫ్ కు ఏవిధంగా సేకరిస్తారని ప్రశ్నించారు.అభివృద్ధి అంటే పరిశ్రమలు ఏర్పాటు ఒక్కటే కాదని, వ్యవసాయ రంగంను కూడా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు.ఆర్సెలార్ మిట్టల్, నిప్పాన్ స్టీల్ ప్లాంట్ భూ సేకరణ కు 2024 నవంబర్ 26 న ఇచ్చిన జీవో నెంబర్ 76 ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులుఎస్. నరసింహమూర్తి, మణిరాజు, ఎస్. గోవిందరావు, ఎల్. చంద్రరావు, జీ వెంకటరమణ, వర్మ, అవతారం రాజు, మోహానంరావు, ,టి. జోగిరాజు, టి. వెంకటరాజు, కె.నానీ, టి.అప్పలరాజు, బి. రాము,బి.గోవింద్, ఎస్. సాగర్, టి. పేర్రాజు, బి. తాతారావు, కె. రమణ, పి. కన్నంరాజు, జీ. తిరుపతిరావు, ఎం . రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## మహిళల ఆర్థిక స్వావలంబనకు హస్తకళలు



**అచ్యుతాపురం, డీసంబర్ 14, మేజర్‌న్యూస్:** ఆత్మనిర్భర్ భారత్లో భాగంగా మహిళల ఆర్థిక స్వావలంబన కోసం హస్తకళలు ప్రముఖ పాత్ర వహిస్తాయని ప్రశాంతి కళాశాల చైర్మన్ శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాలలో జాతీయ హస్తకళల వారోత్స వాలు ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లా డుతూ ఎంబ్రాయిడరీ, జ్యువెలరీ డిజైన్, స్వదేశీ సాం కేతిక రంగులతో కూడిన బొమ్మల తయారీ, వెదురు అల్లికలు, లక్కబొమ్మలు వంటి పలు హస్తకళలకు ప్రభుత్వం అందిస్తున్న శిక్షణా తరగతులను ప్రతి హస్తకళల ప్రదర్శనలో మహిళలు, విద్యార్థులు ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్ర మంలో విద్యార్థులు, మహిళలు, ఎన్సీసీ కేడెట్లు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

## కోటి సంతకాల ర్యాలీ విజయవంతం చేయండి

**- మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు పిలుపు**



**దేవరాపల్లి, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్:** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతి రేకంగా కోటి సంతకాలలో భాగంగా జిల్లాలో చేపట్టిన సంతకాల పత్రాలతో అనకాపల్లిలో సోమవారం నిర్వహించే భారీ ర్యాలీని విజయవంతం చేయాలని మాజీ డిప్యూటీ సీఎం, వైఎస్సార్సీపీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యుడు బూడి ముత్యాలనాయుడు పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. తారువలో ఆదివారం ఆయన స్థానిక విలే కర్లతో మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్రెడ్డి ఆదేశాలతో అనకాపల్లి జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో సేకరించిన సంతకాల పత్రాలను అనకాపల్లి రింగ్ రోడ్డులోని పార్టీ కార్యాలయం నుంచి తాడేపల్లి కేంద్ర పార్టీ కార్యాలయానికి భారీ ర్యాలీ నడుమ తరలిస్తామన్నారు. జిల్లా పార్టీ అధ్యక్షుడు గుడివాడ అమర్నాథ్ నేతృత్వంలో రింగ్ రోడ్డులోని పార్టీ కార్యాలయం నుంచి ఈ ర్యాలీ ప్రారంభమవుతుందన్నారు. సోమవారం ఉదయం 10 గంటల లోగా పార్టీ శ్రేణులు అక్కడికి చేరుకోవాలన్నారు. ఈ ర్యాలీకి నియోజకవర్గంలోని నాలుగు మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, వైస్ ఎంపీపీలు, మండల పార్టీ అధ్యక్షులు, మండల యువజన అధ్యక్షులు, జిల్లా, మండల అనుబంధ సంఘాల సభ్యులు, సర్పంచ్లు, ఎంపీటీసీలు, నాయుకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## కిమ్స్ ఐకాన్‌లో విజయవంతంగా గ్రహణం మొర్రి శస్త్రచికిత్సలు

**- వీటితోపాటు ముఖంలో అవకరాలకూ శస్త్రచికిత్సలు**

**- ఇంగా ఫౌండేషన్, దోషి స్మైల్స్ సంస్థల సహకారం**

**- మాక్సిలోఫేషియల్ సర్జన్ డాక్టర్ వైఎస్ఎన్ రెడ్డి వెల్లడి**



**విశాఖపట్నం, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్:** పుట్టుకతోనే పిల్లలకు వచ్చే గ్రహణం మొర్రి సమస్యను చిన్నతనంలోనే శస్త్రచికిత్సతో నయం చేయించాలి. లేకపోతే అది జీవితాంతం వారిని వేధిస్తూనే ఉంటుంది. గ్రహణం మొర్రికి ముందుగానే శస్త్రచికిత్స చేస్తే.. వాళ్లు అందరిలాగే తినడం, మాట్లాడడం సాధ్యమవుతుంది. లేకపోతే సమాజంలో వాళ్లు అవమానాలకు గురయ్యే ప్రమాదం ఉంటుందని ప్రముఖ దంత వైద్య నిపుణుడు, మాక్సిలో ఫేషియల్ సర్జన్ డాక్టర్ వైఎస్ఎన్ రెడ్డి తెలిపారు. విశాఖపట్నం షీలానగర్‌లోని కిమ్స్ ఐకాన్ ఆస్పత్రిలో 2004 నుంచి ఇప్పటివరకు 3వేలకు పైగా గ్రహణం మొర్రి శస్త్రచికిత్సలు పూర్తి చేసిన సందర్భంగా నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. “మా ఆస్పత్రిలో గ్రహణం మొర్రి శస్త్రచికిత్సలతో పాటు.. ముఖంలో ఉండే అవకరాలనూ శస్త్రచికిత్సలతో నయం చేస్తున్నాం. గ్రహణం మొర్రి అనేది పుట్టుకతోనే వచ్చే సమస్య. ఇప్పటికి మా ఆస్పత్రిలో 15 రోజుల వయసున్న పిల్లల నుంచి 66 ఏళ్ల వయసున్న పెద్దల వరకు అన్ని వయసుల వారికీ ఈ శస్త్రచికిత్సలు చేశాం. అయితే, చిన్న వయసులోనే చేయిస్తే.. వాళ్లలో ఆత్మన్యూనత భావం తగ్గుతుంది. అమెరికాకు చెందిన దోషి స్మైల్స్ సంస్థ వైద్యులు డాక్టర్ నితిన్ దోషి, డాక్టర్ లీనా దోషి స్థాపించిన ఇంగా ఫౌండేషన్ ద్వారా కిమ్స్ ఐకాన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సతీష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి బలరామ్ ఈ మొత్తం కార్యక్రమానికి అండదండలు అందించారు. ఈ బ్యానర్ కింద గడిచిన శస్త్రచికిత్సలను పేదలకు పూర్తి ఉచితంగా చేశాం. వారి ఇంటి నుంచి ఆస్పత్రికి, మళ్లీ తిరిగి ఆస్పత్రి నుంచి ఇంటికి రవాణా సౌకర్యం కూడా మేమే కల్పించాం” అని డాక్టర్ వైఎస్ఎన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంగా ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ, మెడికల్ డైరెక్టర్ర డాక్టర్ కృష్ణ శ్యామారావు, ఇంగా ఫౌండేషన్ ట్రస్టీ డాక్టర్ చేతన్ కుమార్, అసోసియేషన్ ఆఫ్ మాక్సిలోఫేషియల్ సర్జన్స్ ఆఫ్ ఇండియా (ఏఓఎంఎస్ఐ) అధ్యక్షుడు డాక్టర్ ఆర్. మణికందన్, ఏఓఎంఎస్ఐ ఏపీ చాప్టర్ అధ్యక్షుడు డాక్టర్ పి. వసుంధర్, కిమ్స్ ఐకాన్ ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ గోపాల్ రాజు, కిమ్స్ ఐకాన్ ఆస్పత్రి ఆపరేషన్స్ జనరల్ మేనేజర్ మమతా దేవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణ రక్షణే పోలీస్ ప్రధాన లక్ష్యం..

- మేఘాద్రి గడ్డ రిజర్వాయర్ చుట్టూ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు
- ప్రజలు అందరూ పోలీసుల విజ్ఞప్తిని స్వీకరించాలి

**పెందుర్తి సీఐ కెవి సతీష్**

**పెందుర్తి, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్:** విశాఖ మేఘాద్రి గడ్డ రిజర్వాయర్ చుట్టూ ఇటీవలి కాలంలో సందర్శకుల తాకిడి అధికంగా పెరిగింది. ఈ నేపథ్యంలో,సదరు రిజర్వాయర్ నీటిలో స్నానాలు చేయడం, ఈతకు దిగడం వంటి చర్యలు ప్రాణాపాయానికి దారితీసే అవకాశం ఉందని పోలీసులు గుర్తించారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని, సీఐ సతీష్ మేఘాద్రి రిజర్వాయర్ పరిసరా ప్రాంతంలో పోలీస్ పెట్రోలింగ్‌ను మరింతగా పెంచి, ప్రమాదాలను ముందుగానే నివారించే విధంగా స్పష్టమైన ప్రమాద హెచ్చరిక సూచికనలు చేస్తూ ఎక్కడెక్కడ (హెచ్చరిక బోర్డులు) ఏర్పాటు చేశారు. ఈ సూచికల ద్వారా రిజర్వాయర్ పరిసర ప్రాంతంలో స్నానాలు, ఈతలు చేయడం ఎంతటి ప్రమాదకరమో ప్రజలకు తెలియజయనున్నారు.ఈ సందర్భంగా సీఐ కె.వి. సతీష్ కుమార్ మాట్లాడుతూ,"ప్రజల ప్రాణ రక్షణే పోలీస్ శాఖ యొక్క ప్రధాన లక్ష్యం. సందర్శకులు ఎవరూ రిజర్వాయర్ నీటిలోకి దిగకుండా సహకరించి, తమ కుటుంబ సభ్యుల భద్రతకు తామే బాధ్యత వహించాలి" అని విజ్ఞప్తి చేశారు.సదరు చర్యల ద్వారా ప్రమాదాల నివారణకు చొరవ చూపిన పెందుర్తి సీఐ సందర్శకులు మరియు చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు హర్షాతిరేకంగా అభినందిస్తూ,పోలీస్ శాఖకు తమ సహకారాన్ని అందిస్తామని తెలిపారు.




# సత్ప్రవర్తన తో నడుచుకోవాలి..

- రౌడీషీటర్ల కు కౌన్సెలింగ్ ఇచ్చిన పెందుర్తి పోలీసులు



**పెందుర్తి, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్:** పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లకు, సీఐ కె.వి. సతీష్ కుమార్ అదేశాలతో ఎస్సై భాస్కర రావు, విజయకుమార్ ఆదివారం రౌడీ షీటర్ల కు కౌన్సిలింగ్ నిర్వహించారు. మంచి పౌరులుగా మారాలని, సామాజిక శాంతి భద్రతకు భంగం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని రౌడీ షీటర్ల కు సూచించారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే, వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, వారిని నిరంతరం పర్యవేక్షణలో ఉంచుతున్నామనే విషయాన్ని స్పష్టం చేశారు.అలాగే,ప్రతీ ఒక్కరూ సమాజంలో ఆదర్శప్రాయమైన ప్రవర్తనతో ఉండి, కుటుంబ అభివృద్ధికి, సమాజానికి మేలు జరిగే దిశగా నడుచుకోవాలని విజ్ఞప్తి చేశారు. తప్పుదొరుకులు అనుసరించి, తమ జీవితం పాడు చేసుకోవడం కంటే, సత్పథంలో నడిచి, స్వయం అభివృద్ధి సాధించుకోవడమే గొప్పదని సూచించారు.పోలీసు శాఖ ఎల్లప్పుడూ ప్రజల రక్షణకే నిలబడుతుందని, మార్పు చూపించడానికి ముందడుగు వేసిన వారికి ప్రోత్సాహం ఉంటుందని, కానీ అనుచితంగా ప్రవర్తించిన వారిని మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు.ఎవరైనా హద్దు మీరితే మళ్ళీ అరదండలు తప్పవని హెచ్చరించారు.

# ఆల్ ఇండియా ఇన్విటేషన్ ఫుట్‌బాల్ టోర్నమెంట్ ప్రారంభించిన డి ఆర్ ఏం




**విశాఖపట్నం, డిసెంబర్ 14, మేజర్‌జ్యూస్:** విశాఖపట్నంలోని వాల్తైర్ ఫుట్‌బాల్ స్టేడియంలో డి ఆర్ ఏం కప్ ఆల్ ఇండియా ఇన్విటేషన్ ఫుట్‌బాల్ టోర్నమెంట్ జరిగింది. ఈస్ట్ కోస్ట్ రైల్వే స్పోర్ట్స్ అసోసియేషన్ వాల్తైర్ డివిజన్ నిర్వహిస్తున్న ఈ ఫుట్ బాల్ టోర్నమెంట్ ను డి ఆర్ ఏం చిఫ్ గెస్ట్ గా హాజరై ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ బోహ్రా మాట్లాడుతూ వాల్తైర్ డివిజన్ గ్రాండ్ స్కేల్‌లో రెగ్యులర్ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లను నిర్వహిస్తుందన్నారు. కార్యక్రమాలను ప్రారంభించడానికి అనుకూలమైన సమయమని పేర్కొన్నారు. ఈ క్రీడను ప్రోత్సహించడానికి ప్రపంచ ప్రఖ్యాత ఫుట్‌బాల్ ఆటగాడు మెస్సి భారత పర్యటన సమయోచితంగా జరుగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ప్రతిష్టాత్మక ఈవెంట్‌ను నిర్వహించడంలో రైల్వే యొక్క ప్రయత్నాలను ప్రశంసించారు. గ్రామాల నుండి యువ ప్రతిభావంతులను పెంపొందించడానికి స్టేడియంలో మరిన్ని ఈవెంట్‌లను నిర్వహించడానికి భవిష్యత్తులో సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.వాల్తైర్ స్పోర్ట్స్ స్టేడియంలో ఫ్లడ్‌లైట్ల కింద రోజు రాత్రి మ్యాచ్‌లు జరుగుతాయన్నారు. ఇందులో వివిధ రాష్ట్రాలు సంస్థల నుండి 14 జట్లు పాల్గొంటు న్నాయని తెలిపారు. డివిజనల్ రైల్వే మేనేజర్ అధ్యక్షుడు లలిత్ బోహ్రా, జ్యోత్స్నా బోహ్రా, అధ్యక్షురాలు, ఈస్ట్. కోస్ట్ విమెన్ వెల్ఫేర్ మహిళా సంక్షేమ సంస్థబీ ఏ డి ఆర్ ఏం (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) ఈ సంతోష్ రామ్ ఏ డి ఆర్ ఏం (ఆపరేషన్స్) కె. రామ రావు స్పోర్ట్స్ ఆఫీసర్ సీనియర్ డివిజనల్ ఫైనాన్స్ మేనేజర్ ఏం. హరనాథ్ కోటగిరి శ్రీధర్, అధ్యక్షుడు, ఆంధ్ర ప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ స్మతి.ఎన్. ఉషా, సభ్యులు పాల్గొన్నారు.



## టిడిపి కార్యకర్తలకు అండగా గంటా రవితేజ

- కష్టంలో ఉన్న కార్యకర్తల ఇళ్లకు వెళ్లి భరోసా
- యువనేత సేవాభావానికి ప్రశంసలు



**మధురవాడ, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్:** ఎన్నికల సమయంలో కార్యకర్తల ఇళ్ల చుట్టూ తిరిగి హామీలు ఇచ్చే నాయకులను మనం తరచూ చూస్తుంటాం. కానీ ఎన్నికలు పూర్తయిన తర్వాత కార్యకర్తల కష్టసుఖాలను పట్టించుకోని పరిస్థితులు ఎక్కువగా కనిపిస్తున్నాయి. అలాంటి పరిస్థితులకు భిన్నంగా, టిడిపి యువనేత, మాజీ మంత్రి, భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు కుమారుడు గంటా రవితేజ తన సేవాభావంతో కార్యకర్తల మనసులు గెలుచుకుంటున్నారు.మధురవాడ 5వ వార్డు వైయస్సార్ కాలనీలో నివసిస్తున్న పక్కి విష్ణుమూర్తి అనే సామాన్య టిడిపి కార్యకర్త ఇటీవల పక్షవాతం బారిన పడడంతో కేజీహెచ్‌లో చికిత్స పొందారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే యువనేత గంటా రవితేజ స్వయంగా ఆయన ఇంటికి వెళ్లి యోగక్షేమాలు అడిగి తెలుసుకొని, "నీకు ఏ అవసరం ఉన్నా నేను అండగా ఉంటాను" అంటూ భరోసా కల్పించారు. నాయకుడు స్వయంగా తమ ఇంటికి వచ్చి పరామర్శించడంతో ఆ కుటుంబ సభ్యులు భావోద్వేగానికి లోనయ్యారు. అదేవిధంగా, అదే వార్డుకు చెందిన వాసు అనే మరో టిడిపి కార్యకర్త ప్రమాదవశాత్తు కాలు విరగడంతో ఇంటికే పరిమితమయ్యాడు. ఈ విషయం తెలుసుకున్న గంటా రవితేజ మధ్యాహ్న భోజన సమయం అయినప్పటికీ కార్యకర్త కోసం ఎదురుచూసి, ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించి కుటుంబానికి ధైర్యం చెప్పారు. కష్టకాలంలో తమను ఆదుకోవడానికి నాయకుడు నేరుగా రావడం చూసి ఆ కార్యకర్తలు కన్నీటి పర్యంతమై యువనేతకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్తల కష్టసుఖాలను తెలుసుకొని వారికి భరోసా కల్పించడం ఒక నిజమైన నాయకుడి లక్షణమని, ఇలాంటి సేవాభావం కలిగిన నాయకులు భవిష్యత్ తరాలకు ఎంతో అవసరమని పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. గంటా రవితేజ చూపిస్తున్న ఆత్మీయతకు తెలుగు తమ్ముళ్లు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు, యార్లగడ్డ జీవన్, ఓలేటి శ్రావణ్, వంక నూకరాజు, మొదలవలస సరస్వతి, మాధవ, కురుమోజి శ్రీను తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనవరి 9 నుండి 12 వరకు బిహెచ్.పివి గ్రౌండ్స్ లో క్రికెట్ పోటీలు

**లోగోను ఆవిష్కరించిన బిజేపి రాష్ట్ర మీడియా పేనలిస్ట్ కేఎన్ఆర్**




**గాజువాక, డిసెంబర్ 14, మేజర్‌న్యూస్:**గాజువాక పాతకర్ణవాని పాలెం బిజేపి రాష్ట్ర మీడియా పేనలిస్ట్ గాజువాక ఇంచార్జ్ కరణంరెడ్డి నరసింగరావు క్యాంపు కార్యాలయంలో బిహెచ్.పివి మాజీ ఉద్యోగుల సంఘం సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసారు.జనవరి 9 నుండి12 వరకు బిహెచ్.పివి గ్రౌండ్స్ లో జరగబోయే క్రికెట్ పోటీల లోగోను కేఎన్ఆర్ చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి సంబరాలు 2026 సందర్భంగా మాజీ ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యులందరూ కలిసి పది టీంలుగా ఏర్పడి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారని తెలిపారు. బిగ్ బాస్ రెండో సీజన్ విజేత కౌశల్ మండా, భారత క్రికెటర్ నితీష్ రెడ్డి,వంటి పలువురు ప్రముఖులు కూడా వస్తారని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖ బుల్లి తెర డి20 డ్యాన్సర్ జాన్సి, కొరియోగ్రాఫర్ రమేష్ మాస్టర్, కమిటీ సభ్యులు శివ,రాము,అప్పారావు,శ్రీనివాస్, నాయుడు తదితరులు పాల్గొన్నారు.